




జాయింట్ కలెక్టర్ కార్తీక్ బాధ్యతలు స్వీకరణ



ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా కె కార్తీక్ బుధవారం ఉదయం కలెక్టరేట్లోని వారి ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. విజయనగరం జిల్లా జాయింట్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తూ జిల్లా కు బదిలీపై వచ్చిన జాయింట్ కలెక్టర్ కార్తీక్ కు డిఆర్ఓ లవన్న ఘన స్వాగతం పలికారు. అనంతరం జేసీ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దష్టిసారించి జిల్లా అభివద్ధికి తన వంతు కషి చేస్తానని చెప్పారు.

'సోమశిల'కు ప్రమాద హెచ్చరికలు

ఆప్రాన్ నిర్మాణం కోసం ఎదురుచూపులు - రూ.98.5 కోట్లు అవసరం

సోమశిల ప్రాజెక్టు గత కొద్ది రోజులుగా నిర్లక్ష్యానికి గురవుతోంది.. ఆప్రాన్ నిర్మాణం, ప్రాజెక్ట్ మరమ్మతులకు కనీసం నిధులు ఇవ్వకపోవడంతో ప్రాజెక్టు ఉనికికే ప్రమాదం వచ్చి పడింది. గతంలో కేంద్ర నిపుణుల కమిటీ ప్రాజెక్టును సందర్శించి పలు సూచనలు చేసింది. అవి ఎప్పుడో బుట్టదాఖలు చేశారు.ప్రాజెక్టు సంబంధించిన ఆప్రాన్ దెబ్బతిని మరింత శిథిలమైంది. రూ.98 కోట్లు విలువైన పనులను కొంత చేసి పక్కన పెట్టేశారు. ప్రస్తుతం ఆప్రాన్ కోసం రూ. 80 కోట్లు, గేట్ల నిర్వహణ కోసం రూ.2.5 కోట్లు, కండలేరు కరకట్టల కోసం రూ.16 కోట్లు అవసరం ఉందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల ఇరిగేషన్‌శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జిల్లాలో పర్యటించారు. వెంటనే ఆప్రాన్ పనులు ప్రారంభిస్తామని, మరమ్మతులు చేస్తామని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు, వరదలు వచ్చే అవకాశం ఉంది. ఇటీవల తుంగభద్ర ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోవడంతో జిల్లా ప్రజలు, రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఎప్పుడు ఆప్రాన్ పనులు చేపడుతుందా అని ఎదురుచూస్తున్నారు..



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సోమశిల ప్రాజెక్టుతో జిల్లా రైతాంగం సాగునీటి , ప్రజల తాగునీటి సమస్యలు తీరుతున్నాయి. ప్రస్తుతం 78 టిఎంసిల సామర్థ్యంతో ఉంది. భారీగా వర్షాలు వచ్చినప్పుడు అన్ని గేట్లు తీసి పెన్నాకు నీరు విడుదల చేస్తున్నారు. ఇటీవల కాలంలో భారీగాను పెన్నాకు నీరు వస్తుంది. ఈ సమయంలో ప్రాజెక్టుకు ముందు భాగంలో ఆప్రాన్ గతంలో నిర్మించారు. అది సంతృప్తిగానే ఉంది. సంగం పనులు నిర్వహించి వదిలేశారు. గత ప్రభుత్వంలో రూ.98 కోట్లతో ఆప్రాన్ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. సుమారు రూ. 22 కోట్లు విలువైన పనులు చేశారు. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో కాంట్రాక్టరు పనులు సగంలోనే నిలిపేసి వెళ్లిపోయారు. ప్రాజెక్టు బలంగా ఉండాలంటే కీలకమైనది ఆప్రాన్, డ్యామ్ ముందుభాగాన బలంగా నిర్మాణం చేస్తారు. ఇనుము, కాంక్రీట్‌తో నిర్మాణం చేస్తారు. గేట్లు ద్వార నీరు కిందకు వదిలినప్పుడు ఇసుక, మట్టి కొట్టుకుపోకుండా ఆప్రాన్ నిర్మాణం నిలుపుదల చేస్తుంది. ఇప్పుడు తీవ్రంగా దెబ్బతింది. దీనిని పూర్తిగా నిర్మాణం చేయకపోతే ప్రాజెక్టు ఉనికికే ప్రమాదం,. గతనెల 13న రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సోమశిల, కండలేరు ప్రాజెక్టులకు సందర్శించారు. ప్రమాదాన్ని గుర్తించి వెంటనే పనులు చేపట్టాలని అదికారులకు ఆదేశించారు. అందుకోసం అవసరమైన నిధులు సిఎంతో మాట్లాడి మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆప్రాన్ నిర్మాణానికి రూ.80 కోట్లు అవసరం ఉంటుందని చెప్పారు. గత ప్రబుత్వం సోమశిలకు 12 గేట్లు ఉన్నాయి. వీటికి నిత్యం గ్రీస్ పూయడంతోపాటు, మరమ్మతులు చేయాల్సి ఉంటుంది. ఐదేళ్లపాటు ఒక్క రూపాయి గేట్లు మరమ్మతుల కోసం ఇవ్వలేదని అదికారులు తెలిపారు. అనేక చోట్ల గేట్లు తుప్పుపట్టిపోవడం, ఇనుప వైరు దెబ్బతినడం చూశారు. పరిస్థితి ఇలాగే ఉంటే, భారీ వర్షాలు, వరదలు వస్తే ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోతాయని హెచ్చరించారు. తక్షణం ఇందుకోసం రూ.2.5 కోట్లు అవసరమని అ ధికారులు తెలిపారు. అందుకోసం మంత్రి సానుకూలత తెలిపారు. కండలేరు ప్రాజెక్టు కట్టలు బలహీనంగా ఉండడం గ్రహించారు. దీని కోసం రూ.16 కోట్లు అంచనా వేసిన అధికారులు ఆయన హామీ ఇచ్చారు. జిల్లాకు తలమానిక సోమశిల, కండలేరు ప్రాజెక్టులు వీటిని రక్షించుకోకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారు. ఇటీవల తుంగభద్రా డ్యామ్ గేటు కొట్టుకుపోవడంతో జిల్లా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వెంటనే సోమశిల, కండలేరు ప్రాజెక్టులకు అవసరమైన నిధులు మంజూరుచేయాలని ప్రజలు కోరుతున్నారు. మంత్రి, ఆనం రామనారాయణరెడ్డి ఈ రెండు ప్రాజెక్టు నిర్మాణం కోసం కృషిచేస్తున్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి, మంత్రి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. ఎప్పుడు సోమశిల, కండలేరు పనులు ప్రారంభిస్తారా అని ఎదురుచూస్తున్నారు.

పనులు వెంటనే చేపట్టాలి : వసాయ కార్మిక సంఘం

సోమశిల ప్రాజెక్టు పరిధిలోని ఆప్రాన్ పనులు వెంటనే చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ప్రజలకు, రైతులకు ఎంతో ఉపయోగపడే ఈ ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురవుతోందని, ఇదే జరిగితే ప్రాజెక్టు ఉనికికే ప్రమాదమన్నారు. సోమశిల, కండలేరు పరిధిలోని కాలువల్లో పూడిక తీసి, రైతులకు ఉపయోగపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

నేడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు :78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు నగరం ముస్తాబయింది. నగరంలోని ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ దీప కాంతులతో ధగధగ మెరుస్తున్నాయి. నెల్లూరు పోలీసు కవాతు మైదానంలో గురువారం నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ ఉదయం 9 గంటలకు జాతీయ జెండా ఎగరవేస్తారు. స్వీకరిస్తారు.

పంటకోత ప్రయోగాలపై శిక్షణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో బుధవారం వ్యవసాయ సహాయకులకు పంట కోత ప్రయోగాల నిర్వహణపై శిక్షణ తరగతులు జరిగాయి. మండల వ్యవసాయాధికారిణి వివి శిరీష రాణి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల సహా య గణాంకాధికారి పీవీఎస్టీ రాంప్రసాద్ గ్రామ వ్యవసా య సహాయకులకు పంట ప్రయోగ నిర్వహణపై శిక్షణ ఇ చ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రయోగ క్షేత్రం సర్వే నెంబర్ ఎంపిక, ప్రయోగ విధానం గురించి వివరించారు. విస్తరణ జాధికారులు ఎస్ హరిబాబు, ప్రసన్న లక్ష్మి, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

పాఠశాలలో సందర్శన

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ ప్రాంతంలోని కల్లూరు పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న సమాచారం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆ పాఠశాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను నరేంద్ర పాఠశాల విద్యార్థులు అలాగే ఉపాధ్యాయులతో మాట్లాడుతూ వాళ్ళ సమస్యలను తెలుసుకున్నారు. ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి చరణ్, జీవన్,విష్ణు తదితరులు పాల్గొన్నారు

పోలీస్ కవాతు పరిశీలన

నెల్లూరు :స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది పోలీసు పేరేడ్ మైదానంలో నిర్వహించే పోలీస్ కవాతు రిహార్సల్స్ కార్యక్రమాన్ని ఎస్పి జి.కృష్ణకాంత్ స్వయంగా పరిశీలించారు.ఆయన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో నేడు రెట్టింపు ఉత్సాహంతో చేయాలని పిలుపు నిచ్చారు. అడిషినల్ ఎస్పి (అడ్మిన్) సిహెచ్ సౌజన్య, అడిషిలన్ ఎస్పి (ఏఆర్) శ్రీనివాస రావు ఉన్నారు.

సర్వేపల్లిలో భారీ భూ కుంభకోణాలు

పేదల భూములు కాజేశారు - కలెక్టర్‌కు సోమిరెడ్డి ఫిర్యాదు



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :సర్వేపల్లి నియోజ కవర్గంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి భారీ భూకుంభ కోణాలకు పాల్పడ్డారని, పేదల భూములు కాజేశారని, ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో సర్వేపల్లి నియోజ కవర్గంలోని ప్రజలతో వెళ్లి కలెక్టర్‌ను కలిశారు. ఆర్‌డిఒ, వెంకటాచలం, మనుబోలు, పొదల కూరు ప్రాంతాలకు చెందిన తహశీల్దారులు , ఆర్ఐలు, సర్వేయర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రామ సమస్యను ఆయనకు వివరించారు. సమస్యలను విచారించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సోమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో సర్వేపల్లిని కాకాణి అండ్ బ్యాచ్ భూకుంభకోణాలకు అడ్డాగా మార్చిందన్నారు. అక్రమాలు వెలుగులోకి వస్తాయని మొన్న సబ్ కలెక్టర్ కార్యాలయాన్నే తగలబెట్టిన ఘటన మదనపల్లి ఫైల్స్ పేరుతో పాపులర్ అయిందన్నారు. అంతకు ముందే సర్వేపల్లికి సంబంధించి కోర్టులో ఫైళ్లను లేపేసిన ఘటన కూడా చాలా ప్రాచుర్యం పొందిందని తెలిపారు. కోర్టులోని ఫైళ్లే లేపేసిన పెద్దమనుషులకు ఇక ఈ అమాయక గిరిజనులు, పేదల భూములు ఒక లెక్కా అన్నారు. శాశ్వత భూహక్కు చట్టాన్ని దుర్వినియోగం చేసి కోట్లాది రూపాయల విలువైన వందల ఎకరాల భూములను కాకాణి అండ్ బ్యాచ్ అన్యాక్రాంతం చేసిందని దీనిని కాపాడి అర్హులకు అప్పగించాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. బినామీ పేర్లతో చేసిన ప్రతి అక్రమ వ్యవహారం వెనుక కాకాణి హస్తం స్పష్టంగా ఉందని తెలిపారు. వైసిపి పాలనలో ఎమ్మెల్యే, మంత్రి సహకారం లేకుండా సర్వేపల్లి నియోజకవర్గంలో ఇంత భారీ స్థాయిలో భూఅక్రమాలు జరిగే అవకాశమే లేదన్నారు. రామదాసుకండ్రిగ పరిధిలో మూడు దశాబ్దాల క్రితం సీజేఎఫ్ఎస్ ద్వారా పేదలకు 122 ఎకరాలు పంపిణీ చేశారన్నారు. వాటిలో పోర్టు రోడ్డుకు పక్కనే ఉండే అత్యంత విలువైన 57 ఎకరాల భూములను రూ.15 లక్షల చెప్పున హస్తగతం చేసుకున్నారని విమర్శించారు. కలెక్టరేట్‌కు సర్వేపల్లి నుండి పెద్ద ఎత్తున ఆ ప్రాంత రైతులు, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

విద్యతోనే ఉన్నత స్థానం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యార్థులందరూ చదువును ఎక్కడా ఆపకుండా కొనసాగించినపుడే, జీవితంలో ఎలాంటి లక్ష్యం చేరుకోవాలనే ఆలోచనలు కలుగుతాయని, తద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఆనంద్ విద్యార్థులకు ఉద్బోధించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 5 నుండి 10వ తరగతి వరకు ప్రతిభ కనబరిచిన ఎస్‌సి,ఎస్‌టి బాలికలకు స్కాలర్‌షిప్ అందించడానికి కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో కెనరా బ్యాంక్ డాక్టరు బి.ఆర్ అంబేద్కర్ విద్యాజ్యోతి స్కాలర్‌షిప్ స్కీమ్ పేరుతో స్కాలర్‌షిప్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ ఈ స్కాలర్ షిప్ ను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలని సూచించారు.

పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి వితరణ



ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువకుని ప్రస్తుతం లండన్‌లో సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగం చేస్తున్న మద్దా శివన్నారాయణ పాఠశాల అభివృద్ధికి ముందుకొచ్చారు. బుధవారం పాఠశాలకు వచ్చిన శివన్నారాయణ పాఠశాల అభివృద్ధికి రూ. 50 వేల చెక్కును ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావుకు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల పూర్వ విద్యార్థులైన ఉపాధ్యాయులు ఎ.నారాయణ,కె.ప్రభాకర్,ఎం.కొండయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

'ఉపాధి' పనులు గుర్తించండి ..

ప్రజాశక్తి - లింగసముద్రం : ఉపాధి కూలీలకి పనులు కల్పించి వారికి సకాలంలో నగదు జమ చేయాలని కందుకూరు క్లస్టర్ ఎపిఒ బాబురావు తెలిపారు. బుధవారం మండలంలోని పెంట్రాల,ఆర్‌ఆర్ పాలెం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. కూలీలకు పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం ఎంపిఒ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. కొత్త పనులు గుర్తించాలని సూచించారు. ఎంపిఒ కట్టా శ్రీనివాసులు, ఎపిఒ సమీర్ బాషా, ఈసి చిన కోటయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు, బీఎఫ్టి జక్రయ్య , ఫీల్డ్ అసిస్టెంట్లు లు సిబ్బంది పాల్గొన్నారు

పంచాయతీల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - లింగసముద్రం : గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, వీధి దీపాలు,వేస్ట్ మేనేజ్మెంట్ గురించి సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిఒ కట్టా శ్రీనివాసులు చెప్పారు.పంచాయితీ సర్పంచ్ లకు,పంచాయితీ కార్యదర్శి లకు మూడు రోజు రిఫ్రెషర్ ట్రైనింగ్ ప్రోగ్రాం లో భాగంగా బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఏపిఓ సమీర్ భాష, పిఓపిఆర్డి నాగేశ్వరరావు, సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఇఒ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-గుడ్లూరు : మండలంలోని విద్యాశాఖ అధికారిగా శివ నాగేశ్వరరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఉలవపాడు ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం గా పనిచేస్తున్న ఆయన బదిలీపై వచ్చారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి-గుడ్లూరు : మండలంలోని జానకంపేట దగ్గర నుంచి కావలికి అక్రమంగా తరలిపోతున్న రెండు ఇసుక లోడు ట్రాక్టర్లను మైనింగ్ అధికారులు స్వాధీనంచేసుకొని గుడ్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేశారు.

గ్రంథాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు శాఖ గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఒంగోలు కార్యదర్శి కాసు ఆది లక్ష్మి కందుకూరు శాఖ గ్రంథాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు .రికార్డులను పరిశీలించారు.

పవన్ కళ్యాణ్ నిర్ణయాలు భేష్..

ప్రజాశక్తి -నెల్లూరు : పంచాయతీల అభివృద్ధికి డిప్యూటీ సిఎం తీసుకుంటున్న నిర్ణయాలు సముచితంగా ఉంటున్నాయని జనసేన జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేముల పాటి అజయ్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన నగరంలో విలేకరులతో మాట్లాడారు. పవన్ కళ్యాణ్ నిర్ణయాలను ప్రజలు హర్షిస్తున్నారన్నారు. జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, గునుకుల కిషోర్, జమీర్, లాయర్ శ్రీ రామ్, రవి, పాల్గొన్నారు.

బిటిఎ నగర అధ్యక్షులుగా ప్రసాద్

ప్రజాశక్తి - నెల్లూరు : బిటిఎ నగర నూతన అధ్యక్షుడిగా ఎల్ పెంచల ప్రసాద్ ఎన్నికయ్యారు. బుధవారం బిటిఏ నగర శాఖ సబ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశము నకు నగర సబ్ కమిటీ సభ్యులందరూ పాల్గొని కొన్ని తీర్మానాలు ఆమోదించారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పల్లం వేణుగోపాల్ రాష్ట్ర కార్యదర్శులు బి భాస్కర్ అయ్య కే తిరుపతయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆహారం పంపిణీ

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : శుభదినం ఆహారంతోనే విద్యార్థుల ఆరోగ్యం సాధ్యమవుతుందని సుండి గ్రామానికి చెందిన చెరువుపల్లి అనిల్ కుమార్. మండలంలోని సుండి గ్రామంలో గ్రామ టిడిపి యువ నాయకులు చెరువుపల్లి సాంబశివరావు సూచనలతో పాఠశాల విద్యార్థులకు పుష్టికరమైన ఆహారాన్ని పంపిణీ చేశారు. పాఠశాలలోని120 మంది విద్యార్థులకు మధ్యాహ్న రుచికరమైన భోజనంలో విద్యార్థులకు వడ్డించారు. ప్రధానోపాధ్యాయులు షేక్ యస్ దాని బాషా కండ్లగుంట శ్రీనివాసులు ఉన్నారు.

సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ




ప్రజాశక్తి-నెల్లూరు : ఈ నెల 16వ తేదీ నుంచి నగరంలో జరగనున్న సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని ఆ సంఘం నగర అధ్యక్ష, కార్యదర్శులు ఏ శ్రీనివాసులు జి నాగేశ్వరరావు కార్మికులకు పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఆగస్టు 16, 17, 18 తేదీలలో నగరంలో జరగనున్న సందర్భంగా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలు అనుసరిస్తూ పబ్లిక్ సెక్టార్ను దివాలా తీస్తున్నదని విమర్శించారు. కొత్త నేర చట్టాలు, నాలుగు లేబర్ కోడ్స్, రోడ్డు రవాణా బిల్లు లాంటి కార్మిక వ్యతిరేక చట్టాలతోపాటు, రైతాంగం నడ్డి విరిచే విధానాలను కేంద్రం అవలంబించడం సిగ్గుచేటన్నారు. ఐద్వా నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ బి బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ శెట్టిగుంట రోడ్డు లోని విఎంఆర్ భవన్ నుండి పప్పుల వీధి మీదుగా పూలే బొమ్మ సెంటర్, సంతపేట మీదుగా ఏబీఎం కాంపౌండ్ వరకు నిర్వహించారు. సిఐటియు నగర ఆఫీస్ బేరర్స్ కత్తి శ్రీనివాసులు, మూలం ప్రసాద్, ఆర్ శ్రీనివాసులు, అశోక్, నాయకులు పి సూర్యనారాయణ, సిహెచ్ దామోదర్ రెడ్డి, పి వేణు, కామాక్షమ్మ, మల్లెమ్మ, ఎన్ వెంకటేశ్వర్లు, పి మురళి, అంకయ్య, చెంచులు, ఆవుల పెంచలయ్య పాల్గొన్నారు.

అపర భగీరథుడు నరసింహం

నేడు చేవూరులో సంస్మరణ సభ -హాజరుకానున్న సిపిఎం రాష్ట్ర నాయకులు

ప్రజాశక్తి-గుడ్లూరు

మండలంలోని చేవూరు గ్రామ సర్పంచిగా 1981లో ఎన్నికైన సిపిఎం నాయకులు నూతలపాటి నరసింహం గ్రామ స్వరూపాన్ని మార్చి అపర భగీరథుడుగా గుర్తింపు పొందారు. అనారోగ్యం కారణంగా ఈనెల 1న మృతి చెందిన నరసింహ గురించి గ్రామస్తులు గ్రామానికి చేసిన సేవలు గురించి చర్చించుకుంటున్న సందర్భంగా ప్రజాశక్తి దృష్టికి వచ్చిన కొన్ని అంశాలు చర్చిస్తున్నాం.. ఆయనకు ముందు ఎన్నికైన అనేకమంది సర్పంచులు చేయలేని పనులు నరసింహ గ్రామస్తులతో సమావేశాలు జరిపి దీర్ఘకాలిక సమస్యలపై దష్టి పెట్టడంతో గ్రామాన్ని అభివద్ధి పదంలో నడిపించారు. ముఖ్యంగా ఏడు వందల నిరుపేదల కుటుంబాలకు చెందిన కొద్దిపాటి పొలానికి సాగునీరు లేక బీడు భూములుగా ఉండిపోయాయి దీన్ని గమనించిన సర్పంచిగా ఎన్నికైన నూతలపాటి నరసింహం గ్రామానికి సమీపంలో ఉన్న చెరువు నీటిని పేదల భూములు కి మళ్లించేందుకు అధికారులతో చర్చించి చెరువు దగ్గర్నుంచి పొలాల వరకు ఉన్న కిలోమీటర్లు దూరంలో నుంచి పంట కాలువ తవ్వించి నిర్మించారు. నిధులు చాలక పోవడంతో తన ఆస్తులు అమ్మి పంట కాలువ నిర్మించారు. దీంతో సుమారు వెయ్యికి పైగా ఉన్న పేదల భూముల్లో పంటలు పండేందుకు సులువు అయింది. స్వర్ణకారు, చిన్న కారు రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లి విరిసింది. దేనికి పనికిరాని భూము లలో వరి పంటలు సాగు చేశారు దీంతో పేద రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందసాగారు. గ్రామానికి చేసిన మేలు మరువలేక నూతలపాటి నరసింహం మళ్లీ మళ్లీ జరిగిన ఎన్నికల్లో ఆయనే సర్పంచిగా ఎన్నుకోవడంతో గ్రామాన్ని మరింత అభివద్ధి చేసేందుకు కంకణం కట్టుకున్నాడు మొత్తం ఐదు వేల జనాభా ఉన్న చేవూరు గ్రామాన్ని అభివద్ధి చేసేందుకు అనేక ప్రణాళికలు తయారుచేసి అమలపరిచారు. 900 కుటుంబాలకి పక్కా గహాలు నిర్మించేందుకు చేసిన కషి ఫలించటంతో నిరుపేద కుటుంబాల వారందరికీ వివాహం చేసుకున్న జంటలకి ఏంటి స్థలాల తోటి పక్క గహాలు నిర్మించడం జరిగింది గ్రామంలో ప్రతి ఇంటికి నీటి కొళాయి నిర్మించి రక్షిత నీటి పథకం ద్వారా తాగునీటి సమస్య లేకుండా కృషి చేశారు. సుదీర్ఘ కాలం పాటు సిపిఎం ఏండి విశేషమైన గుర్తింపు పొందారు. నరసింహ ఏకైక కుమారుడు నూతలపాటి శ్రీనివాసులుతోపాటు నరసింహం కుటుంబంలోని సభ్యులందరూ అభ్యుదయ భావాలు పునికి పుచ్చుకునేటట్లు చేశారు



నరసింహం దంపతులను సత్కరిస్తున్న దృశ్యం



నూతలపాటి నరిసంహం (ఫైల్)

నేడు చేవూరులో నరసింహం సంస్మరణ సభ

సిపిఎం కందుకూరు నియోజకవర్గం సీనియర్ నాయకుడు, చే వూరు గ్రామ మాజీ సర్పంచ్ నూత ల పాటి నరసింహం సంస్మరణ సభ స్వాతంత్ర దినోత్సవం రోజు 15వ తేదీ ఉదయం 10.30గంటలకు జరుగు తుందని సిపిఎం మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వర రావు, మూలం రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య, మిరియం వెంకటేశ్వర్లు, ప్రసంగిస్తారని తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కందుకూరు :కందుకూరు మున్సిపాలిటీని సుందరంగా ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అడుగులు వేస్తున్నారు. అన్ని వార్డుల్లో పూర్తిగా సిసి రోడ్లు, సైడ్ కాలువలు నిర్మించి, తద్వారా స్వచ్ఛ కందుకూరుగా మార్చాలన్న పట్టుదలతో ముందుకు సాగుతునట్లు ఎంయల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు..కందుకూరు పట్టణంలోని ఉప్పుచెరువు వద్ద శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం దగ్గర నుంచి కోవూరురోడ్డు లోని అగపే చర్చి వరకు డ్రైనేజీ కాలువ నిర్మాణానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం శంకుస్థాపన చేశారు. మున్సిపల్ కమిషనర్ కె.వి.కష్ణారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు ఉన్నం వీరాస్వామి, చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, వడ్డేళ్ళ రవిచంద్ర, చుండూరి శ్రీను, మధు, యర్రా మసలయ్య, షేక్ నాగూర్, వేముల ప్రసాద్, సవిడిపోయిన వెంకటకష్ణ, ముచ్చు వేణు, పులి నాగరాజు, కంసాని మయూరి, భవనాసి వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



ఎంఎల్‌ఎను కలిసిన కామాక్షి నాయుడు

ప్రజాశక్తి-కందుకూరు

రాష్ట్ర కాపు బలిజ జేఏసీ మహిళా అధ్యక్షురాలుగా కందుకూరుకి చెందిన కామాక్షి నాయుడుని రాష్ట్ర కాపు బలిజ జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు నియమించిన సందర్భంగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజవర్గంలో కాపులు సమస్య గురించి చర్చించారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు.

విద్యారంగం సమస్యలు పరిష్కరించాలి : యుటిఎఫ్



ప్రజాశక్తి-నెల్లూరు : యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ప్రభుత్వ విద్యా రంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని దశలవారి పోరాటంలో భాగంగా రెండవ దశలో అందరూ శాసనసభ్యులకు వినతి పత్రాలు అందజేసే కార్యక్రమంలో భాగంగా బుధవారం రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి యూటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ నవ కోటేశ్వరావు సమస్యలను వివరించారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి చలపతి శర్మ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం.సి. అచ్చయ్య జిల్లా కోశాధికారి ఎ. మురళీధర్ రావు జిల్లా కార్యదర్శిలు కె. నాగిరెడ్డి ఎస్‌కె .ఖాజావలి ఎన్. సురేంద్రబాబు , జి.దయాకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.


పొగాకు ఉత్పత్తుల వినియోగంతో చేటు

ప్రజాశక్తి-నెల్లూరు : పొగాకు ఉత్పత్తుల వినియోగం అనారోగ్యకరమని, పొగాకు ఉత్పత్తుల వినియోగాన్ని ఏ విధంగా నియంత్రించాలి అన్న అంశంపై జిల్ల వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిఎంహెచ్‌ఓ ఆధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లీగల్ కన్సల్‌టెంట్ శివ మాట్లాడుతూ పోగాకు , వాటి ఉత్పత్తుల నియంత్రణ, సిఓటిపిఎ-2003 చట్టాలను అన్ని శాఖల వారి సహకారంతో పక్కాగా అమలు చేయాలని కోరారు. ఎన్‌సిడి పిఒ డాక్టరు సుధీర్‌కుమార్ మాట్లాడారు. హైకోర్టు న్యాయవాధి ప్రదీప్, పోలీసు శాఖ, విద్యాశాఖ, పంచాయతీ, మున్సిపల్, రవాణా, లేబర్, ఆహార భద్రత శాఖలకు సంబంధించిన అధికారులు ఎన్‌సిడి విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

బెస్ట్ సర్కిల్ పురస్కారం

ప్రజాశక్తి-నెల్లూరు :78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఏపీఎస్పీడీసీఎల్ వారు ప్రకటించిన అవార్డులలో భాగంగా జిల్లాకు బెస్ట్ సర్కిల్ అవార్డుకు ఎంపికైందని విద్యుత్తు శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మధ్యాహ్న భోజన కార్మికురాలు పల్లవిని కొనసాగించాలి



ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలు తాడి పల్లవిని కొనసాగించాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.కె రెహానా బేగం డిమాండ్ చేశా రు. మండలంలోని ఇస్క పాలెం ప్రాథమిక పాఠశాలలో ఎండిఎం కార్మికురాలు తాడి పల్లవిని అ కారణంగా తొలగించి, ఆ బాధ్యతను మరొకరికి అప్పగించడం జరిగింది. అందుకు ఎండిఎం యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఎంఇఒ కార్యా లయం ఎదుట నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సంద ర్భంగా రెహా నా బేగం మాట్లాడుతూ గత 20 ఏళ్ల గా ఎ టువంటి రిమార్కు లేకుండా ఎండిఎం పథకం కార్మికురా లిగా కొన సాగుతున్న పల్లవిని ఎలా తొలగిస్తారని ప్రశ్నిం చారు. ముందస్తు నోటీసు జారీ చేయ కుండా ఉన్నఫళంగా తొలగించడం ఏమిటని రెహానా బే గం ఆగ్రహం ప్రశ్నించారు. ఎంఈ ఓ సన్నపురెడ్డి వేణుగోపాల్ రెడ్డికి వి నతి పత్రం అందజేశారు. సీఐటీ యూ మండల కార్యదర్శి మారుబోయిన రాజా, మధ్యా హ్న భోజన కార్మికుల యూనియన్ మం డల అధ్యక్ష, కా ర్యదర్శులు తమ్మిరె డ్డి రేవతి, పీ. శీనమ్మ, కె. సుహాసిని, రమణమ్మ, టీ. మమత, మంజుల, శాంతి, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశిన పర శురా మయ్య ఉన్నారు.

హర్ ఘర్ తిరంగా ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు : భక్తవత్సలనగర్ ప్రాంతంలోని కెఎన్‌ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల విద్యార్థులు హర్‌ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. బుధవారం అసోసియేట్ ఎన్ సి సి ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. విజయ్ ప్రకాష్ రావు జెండా ఊపి ప్రారంభించారు.

తోటపల్లిగూడూరు కోడూరు పంచాయతీ చెన్నపల్లిపాలెం హైస్కూల్ లో 78వ స్వాతంత్ర్య దినోత్స వాన్ని పురస్కరించుకొని బుధవారం అత్యంత వైభవంగా హర్ ఘర్ తిరం గా ర్యాలీ జరిగింది మండలంల సౌత్ ఆములూరు ప్రా థమికోన్నత పాఠశాలలో బుధవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం వైభవంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ అహ్మద్ భాషా, పం చాయతీ కార్యదర్శి సిహె చ్. విజయదుర్గ, గ్రామ సర్పం చ్ చె రుకూరు సరళ కుమారి, క్లస్టర్ ఇం చార్జ్ మద్దెన గో పాలనాయుడు, గ్రా మస్తులకు పతాకాలను అందజేశారు.

16న అన్న క్యాంటీన్ ప్రారంభం

పజాశక్తి-కందుకూరు : సిఎం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకి అన్న క్యాంటీన్లు ప్రారంభంకానున్నట్లు ఎంయల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. అందులో భాగంగా కందుకూరులోని పెద్ద బజార్లో, కూరగాయల మార్కెట్ సెంటర్ లో అన్నా క్యాంటీన్ నుశాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా 16వ తేదీ ప్రారంభించడానికి రగంసిద్ధ చెశారు.

సర్దార్ కుటుంబానికి మంత్రి ఆనం పరామర్శ



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆత్మకూరు మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సర్దార్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, సర్దార్ తండ్రి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోపారం వెంకట రమణమ్మ, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, ఆత్మకూరు పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ చల్లా రవికుమార్ రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి పనులపై సమీక్ష



మాట్లాడుతున్న అధికారులు

ప్రజాశక్తి బిట్రగుంట : బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండలంలో తాగునీటి సంబంధించిన పనులపై గ్రామీణ నీటి సరఫరా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జలజీవన్ మిషన్ పథకం కింద జరుగుతున్న పనుల గురించి పైలట్ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేస్తున్న వాటర్ ట్యాంకుల గురించి ప్రతి గ్రామంలోనూ ఉన్న నీటి సమస్యల గురించి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాట్లాడుతూ మండలంలో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఎంపిడిఓ దగ్గుమాటి వెంకటక్రిష్ణారెడ్డి సహకారంతో తాగునీటి సమస్యలను తొందరలోనే పరిష్కరిస్తామన్నారు. ఎంపిడిఓ వెంకటసుబ్బారావు మాట్లాడుతూ ప్రతిగ్రామంలో తాగునీటి పథకాన్ని ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించామని తెలిపారు. సమీక్ష సమావేశంలో టిడిపి మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు, విస్తరణ అధికారి శ్రీదేవి, అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఏపిలగుంట స్కూల్లో 'శుభ దిన్ భోజన్'



ప్రజాశక్తి మర్రిపాడు : మండలంలోని ఏపిలగుంట మెయిన్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం శుభ దిన్ భోజన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గాలిభోయిన ప్రభాకర్ దత్తత్తుతో విద్యార్థులకు చికెన్, బిర్యానీ, స్వీట్లతో మంచి రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ-2 ధనలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ శుభదిన్ భోజన్ చాలా మంచి కార్యక్రమమని, ప్రత్యేక సందర్భాల్లో విద్యార్థులకు ఇలా మంచి రుచికరమైన భోజనాన్ని అందించడానికి దాతలు వివిధగా ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో మండల రిసోర్స్‌పర్సన్ రాజేంద్రకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, సహోపాధ్యాయులు మాల్యాద్రి, ఎస్ఎంసి చైర్మన్ సుజాత, వైస్ చైర్మన్ శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ బదిలీ



ప్రజాశక్తి - వరికుంటపాడు : వరికుంటపాడు ఎంపిడిఒగా విధులు నిర్వహిస్తున్న తోట వెంకట కృష్ణకుమారి ఎన్నికలలో సాధారణ బదిలీలో భాగంగా బాపట్ల జిల్లా పర్చూరుకు బదిలీపై వెళ్లారు. ఎన్నికలకు ముందు ఆమె బదిలీపై ఇక్కడికి రాగా తిరిగి ప్రభుత్వం ఎక్కడివారిని అక్కడే నియమించడంతో ఆమె బదిలీపై వెళ్లారు. బుధవారం స్థానిక కార్యాలయంలో సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, నాయకులు, పలువురు అభినందించి ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చండ్ర మధుసూదన్ రావు, మాజీ మండల కన్వీనర్ వెంకయ్య, ముణ్జే లక్ష్మి నారాయణ, నాదేళ్ల రాజా, పోక మహేష్, యరగాని మాలకొండా రెడ్డి, తెల్లగొర్ల వెంకయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సత్వరమే సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : పెండింగ్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తహశీల్దార్ ఎం.సుభద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని 17పంచాయతీలో రెవెన్యూ సమస్యలు పెండింగ్‌లో ఏమైనా ఉంటే వాటిని వెంటనే సిబ్బంది పరిష్కరించాలని ఆదేశించారు, సర్వేయర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముటేషన్ కౌలు రైతు కార్డులు, పలు రకాల ధ్రువీకరణ పత్రాలు పెండింగ్‌లో ఉంటే పరిశీలించి వాటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ హమీద్, మండల సర్వేయర్ రవికుమార్, వీఆర్‌ఓలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భోజనం, దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : పాతూరులో ఉన్న శంకరమఠం వద్ద 45మంది యాచకులకు దుస్తులు, భోజనం ప్యాకెట్లు, అందజేసినట్లు "బ్రాహ్మణ మహా సంఘం" తెలిపింది. కార్యక్రమంలో వివిఎస్ ప్రసాద్ అధ్యక్షులు అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ బి.వెంకటేశ్వర్లు, జి వి సుబ్రహ్మణ్యం, జాయింట్ సెక్రటరీలు బి రమేష్, ఎస్.రవికుమార్ శర్మ, కనపరాల శ్రీనివాసరావు, కోశాధికారి ఆర్‌వి.శేఖర్ రావు, శంకర మఠం అర్చకులు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

'హర్‌ఘర్ తిరంగా'



ప్రజాశక్తి-ఉదయగిరి : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎంపిపి చింతరెడ్డి పద్మావతి ఆధ్వర్యంలో సీతారామపురం మండల పరిషత్ కార్యాలయం నుండి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రతిఒక్కరూ దేశ భవిష్యత్తు కోసం పనిచేసే స్వాతంత్ర్య పోరాట యోధులను గుర్తించుకుని వారి అడుగుజాడల్లో నడవాలని బాధ్యత అందరిపై ఉందని పలువురు మాట్లాడారు. వైస్ ఎంపిపి నేలటూరి సారమ్మ, సీతారామపురం సర్పంచ్ కొడవటికంటి భాగ్యమ్మ, ఎంఇఓ, ఎమ్మార్వో, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎఎస్‌పేట మండలంలో మండల అభివృద్ధి అధికారి, జిల్లా అధికారుల వారి ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అందరూ సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు అందరూ హర్ ఘర్ తిరంగాలో భాగంగా అందరూ జాతీయ జెండాలతో సెల్ఫీ దిగి https://harghartiranga.com అనే వెబ్సైట్ ఫోటోలు అప్లోడ్ చేసి సర్టిఫికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

పంచలోహ విగ్రహం లభ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని నల్లపరెడ్డిపల్లి గ్రామంలో పురాతన నాగపడిగ రూపంలో ఉన్న పంచలోహ విగ్రహం నేలలో లభ్యమైంది. గ్రామంలో నిర్మించి గల కొద్ది రోజులుగా నిరుపయోగంగా ఉన్న చెత్త సంపద ఉత్పత్తి కేంద్రాన్ని సిద్ధం చేసేందుకు మండల అధికారులు ఆదేశించడంతో ఇక్కడ వాచ్‌మెన్ ఉన్న శ్రీరాములు చెత్త ఉత్పత్తి కేంద్రం చుట్టూ వైపుల ఉన్న చెత్తాచెదారాలను మట్టి గుట్టలను సరి చేస్తున్న క్రమంలో ఓ చోట నేలలో తవ్వుతూ ఉండగా నాగపడిగతో ఉన్న ఓ పంచలోహ విగ్రహాన్ని గుర్తించారు. ఈ విగ్రహం చాలా బరువుగా ఉండడంతో దానిని పక్కనే పెట్టి గ్రామస్తులకు ఈ విషయాన్ని తెలపడంతో గ్రామస్తులు అక్కడికి చేరుకుని గ్రామ ప్రాంతంలో ఇటువంటి విగ్రహం లభించడం శుభం జరుగుతుందని బొట్టు పెట్టి పూలు జల్లి పూజ కార్యక్రమాలు చేపట్టారు. నేలలో పంచలోహ విగ్రహం దొరికిన విషయం ఆ నోటా ఈ నోటా తెలిసి తండోపతండాలుగా చుట్టుపక్కల గ్రామస్తులు ఇక్కడికి చేరుకుని ఈ విగ్రహానికి పూజ కార్యక్రమాలు చేపడుతూ నైవేద్యాలు ప్రారంభించారు. తమ గ్రామంలో నేలలో లభించిన ఈ విగ్రహానికి ప్రత్యేకపూజలు నిర్వహించి దేవాలయంలో దానిని ప్రతిష్టిస్తామని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయంపై గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామంలో మట్టిలో ఈ విగ్రహం లభించడం ఆశ్చర్యంగా ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-కోవూరు : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోవూరు లీగల్ సెల్ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి పి చైతన్య అన్నారు. కోవూరు గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు .డ్రగ్స్ వాడటం కారణంగా ఆరోగ్యం క్షీణించి పోతుందన్నారు. అలాంటి వాటి జోలికి వెళ్లకుండా చదువుపైన వారియొక్క బంగారు భవిష్యత్తు పైన దృష్టి పెట్టాలన్నారు. .అనతరం కళాశాల ప్రిన్సిపల్ కే సందీప్ కుమార్ మాట్లాడుతూ మత్తుకు బానిస అయితే సమాజం లో ఒక వున్మాదిలగా మారిపోయి విచక్షణ కోల్పోతాడన్నారు. మత్తు పదార్థాల జోలికి వెళ్ళకుండా వాటిని నియంత్రించాలన్నారు . ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సి ఐ ప్రసాద్ రెడ్డి, లీగల్ సెల్ సభ్యులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-ఉదయగిరి : సీతారామపురంలోని హరిజనవాడలో ఎంపిపి నిధులతో చేపడుతున్న వాటర్‌ప్లాంట్ నిర్మాణానికి బుధవారం ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి, సర్పంచ్ కొదవటి కంటి భాగ్యమ్మ భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు పెద్దపులి హైదర్ వలీ, బసినేనిపల్లి సర్పంచ్ విజయమ్మ, పంచాయతీ కార్యదర్శి జీవన్, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పర్యటనలతోనే సమస్యలకు పరిష్కారం



మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్
అధికారులందరూ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి కేత వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హాజరై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్, మెడికల్ అండ్ హెల్త్, వ్యవసాయం, సోషల్ వెల్ఫేర్, ఐసిడిఎస్, ఎన్‌ఆర్‌ఇ జిఎస్ శాఖల ద్వారా అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను ఆయా శాఖల అధికారులు మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి ఆనం మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు అందరూ కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించినప్పుడు సమస్యలు తెలుస్తాయని తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల పర్యవేక్షణ బాధ్యత మండలస్థాయి అధికారులదేనని అన్నారు. గ్రామాల్లో పర్యటించి సర్పంచ్‌లు, ఎంపిటిసిలను, స్థానిక నాయకులను భాగస్వామ్యం చేసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని హితవు పలికారు. గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు కూడా గ్రామానికి అవసరమైన పనుల జాబితాను రూపొందించుకుని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుకునేందుకు కృషి చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులను సమన్వయం చేసుకుని గ్రామానికి మంజూరైన అభివృద్ధి పనుల విషయమై తెలుసుకోవాలని సూచించారు. త్వరలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆత్మకూరు జిల్లా వైద్యశాలకు రానున్నారని, మంత్రితో చర్చించి ఆత్మకూరు ఆస్పత్రి అభివృద్ధికి చర్యలు చేపడతామని తెలిపారు. ఆగస్టు నెలాఖరులోగా అధికారుల బదిలీలు పూర్తి చేసి సెప్టెంబర్ 1 నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించి రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంటూ ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి తెలిపారు. సమావేశంలో జెడ్‌పి సిఇఒ కన్నమనాయుడు, డ్వామా పిడి శ్రీనివాసులు, ఆర్‌డిఒ మధులత, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, హౌసింగ్ పిడి దయాకర్, డివిజన్, మండల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం కార్యకర్త బొమ్మిశెట్టి కొండయ్య మృతి

- పలువురు నేతలు నివాళి



మాట్లాడుతున్న చంద్ర రాజగోపాల్

ప్రజాశక్తి-నెల్లూరు
పొదలకూరు మండలం విరువూరు గ్రామంలో సిపిఎం కార్యకర్త బొమ్మిశెట్టి కొండయ్య బుధవారం తెల్లవారుజామున ఫిట్స్ వ్యాధితో మృతి చెందారు. బొమ్మిశెట్టి కొండయ్య మృతి చెందిన సమాచారం తెలుసుకున్న సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా విరువూరు గ్రామానికి చేరుకున్న ఆయన, పలువురు సిపిఎం నాయకులు బొమ్మిశెట్టి కొండయ్య మృతదేహానికి ఎర్రజెండా కప్పి నివాళలర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొమ్మశెట్టి కొండయ్యకు (55) సంవత్సరాలని, గత 30 సంవత్సరాల క్రితం విరువూరు గ్రామంలో పార్టీని ప్రారంభించి చనిపోయే వరకు పార్టీ సానుభూతిపరుడిగా కొనసాగుతూ ప్రజలను అంటిపెట్టుకొని పని చేశారన్నారు. గ్రామ సర్పంచ్‌గా, గ్రామ సిపిఎం శాఖ కార్యదర్శిగా పని చేశారని, అంతే కాకుండా ఎంపిటిసిగానూ పోటీ చేశారన్నారు. ఆయన నిరంతరం ఆ గ్రామంలో పేద ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఇళ్ల స్థలాలు, రేషన్‌కార్డులు, వైద్యసేవలు అందించడంలోనూ ఆ ప్రాంత నిరుపేదలకు ఎంతో అండదండలందించారన్నారు. పలువురు సిపిఎం నాయకులు మాట్లాడుతూ బొమ్మిశెట్టి కొండయ్య సేవలను గుర్తు చేశారు. గత 30 సంవత్సరాల నుంచి పార్టీతో పేద ప్రజలతో ఉండేవాడని ప్రజలకు తన శక్తి కొలది సేవ చేశాడని, ఆయన బాటలో అందరూ పయనించాలని పార్టీ జిల్లా కమిటీ తరపున ఆయన భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన తల్లి, కుమారుడు, కుమార్తెకు సంతాపాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి బి.కృష్ణయ్య, పొదలకూరు ఏరియా పార్టీ బాధ్యులు కె.పెంచలనర్సయ్య, స్థానిక సిపిఎం నాయకులు బి.మనోహర్, తాటిపర్తి గ్రామ నాయకులు రంగయ్య, విరువూరు గ్రామ నాయకులు యానాదిరెడ్డి, కాలేషా, సూరాయిపాళెం పార్టీ నాయకులు శంకయ్య, బొమ్మిశెట్టి కొండయ్య, బంధుమిత్రులు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి

100 అడుగుల ఎత్తులో జాతీయ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి
100 అడుగుల ఎత్తులో కావలి పట్టణంలో నెలకొల్పబోతున్న జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగష్టు15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఉదయం 10.30 గంటలకు జెండాను ఆవిష్కరించునున్నామని తెలిపారు. కావలి పట్టణానికి ఒక గుర్తింపు తీసుకురావడానికి, విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరిలో జాతీయభావం పెంపొందేలా ఈ స్థూపాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రతిఒక్కరూ ఈ ప్రదేశాన్ని సందర్శించేలా "ఐ లవ్ కావలి" అంటూ సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేశామన్నారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, గాంధీజీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లాకు చెందిన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, గాన గంధర్వుడు ఎస్‌పి బాల సుబ్రహ్మణ్యం, జాతీయగీతం రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్, మా తెలుగుతల్లి గేయ రచయిత శంకరంబాడి సుందరాచారి, వందేమాతరం గీతం రచయిత బకిమ్ చంద్రచటర్జీ, మిస్సైల్ మ్యాన్, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య, మొదటి తెలుగు ప్రధాని పి వి నరసింహారావు, భారతీయ సామాజిక కార్యకర్త మహాత్మా జ్యోతిరావు పూలే, ప్రముఖ సంఘ సేవకురాలు మథర్ థెరిస్సా, ఆంధ్ర రాష్ట్రం కోసం కృషి చేసి అశువులు బాసిన శ్రీ పొట్టి శ్రీరాములు, భారతదేశ నాల్గవ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్, మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి చిత్రపటాలతో పాటు, కావలి అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడిన 1955 నుండి నేటి వరకు పనిచేసిన ఎంఎల్ఎలు బత్తిన రామకృష్ణారెడ్డి, ఎల్లంపల్లి పెంచలయ్య, జి.సుబ్బులు నాయుడు, గొట్టిపాటి కొండపనాయుడు, కలికి యానాది రెడ్డి, పాతళ్లపల్లి వెంగలరావు, వంటేరు వేణుగోపాల్ రెడ్డి, మాగుంట పార్వతమ్మ, బీద మస్తాన్ రావు, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఫొటోలను, కావలి ప్రముఖులైన ప్రముఖ విద్యావేత్త డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి, కావలి ప్రాంతానికి చెందిన ప్రముఖ సినీనటులు రాజనాల కాళేశ్వర రావు, తదితర ఫొటోలతో "గ్యాలరీ" ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, పోతుగంటి అలేఖ్య, కుందుర్తి కిరణ్, ఆలా శ్రీను, జనిగర్ల మనోహర్, జంపాని ప్రసాద్, విక్రమ్‌రెడ్డి, అల్ హర్, ఏ.వెంకటేశ్వర్లు, పులి రమేష్, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మంచి చేయడమే లక్ష్యం



నీళ్ల బిందెను అందిస్తున్న వేమిరెడ్డి దంపతులు

ప్రజాశక్తి-కోవూరు
నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల రాకతో లేగుంటపాడు గ్రామంలో పండుగ వాతారణం కనిపించింది. వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన వేమిరెడ్డి దంపతులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ముందుగా వేమిరెడ్డి దంపతులు విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వి.పి.ఆర్ అమృతధార వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం అత్యాధునిక హంగులతో నిర్మించిన లేగుంటపాడు గ్రామ సచివాలయాన్ని ప్రారంభించి, సిసి రోడ్డు, వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలా ఫలకాలు ఆవిష్కరించారు. గ్రామంలో 6 లక్షలతో సిసి రోడ్లు, 38 లక్షల నిధులతో ట్యాంకు నిర్మించనున్నారు. అనంతరం స్థానిక సర్పంచ్ జెట్టి రాజగోపాల రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న వేమిరెడ్డి దంపతులను టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తాను అనుకోని పరిస్థితులలో ప్రత్యక్ష రాజకీయాలలోనికి వచ్చానని, తాను చేసే సేవా కార్యక్రమాలకు రాజకీయాలకు సంబంధం లేదన్నారు. ఎన్నికలయ్యాక తాము ప్రజలకు అందుబాటులో ఉండమని అవాకులు చెవాకులు ప్రచారం చేసిన ప్రత్యర్థులకు తమ పనితీరుతోనే సమాధానం చెబుతామన్నారు. లేగుంటపాడు గ్రామానికి హైవేతో కనెక్టివిటి రోడ్డుకు నిధులు సాధించి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా జిల్లా వ్యాప్తంగా దాదాపు 150 వాటర్ ప్లాంట్లు పెట్టామని, ఒక్క కోవూరు నియోజకవర్గంలోనే ఇప్పటి వరకు 18 వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లేగుంటపాడు గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న స్థానిక సర్పంచ్ జెట్టి రాజ గోపాల్ రెడ్డి సేవలను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొనియాడారు. ప్రజల అవసరార్థం కొన్ని అత్యవసర పనులకు సొంత నిధులు వెచ్చించడానికి కూడా వెనకాడేది లేదన్నారు. అనంతరం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ లేగుంటపాడు గ్రామంలో వాటర్ ప్లాంట్ పెడతానన్న తన ఎన్నికల హామీని విపిఆర్ ఫౌండేషన్ ద్వారా అమలు చేసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి గ్రామంలో లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజ గోపాల్ రెడ్డి లాంటి ప్రజా ప్రతినిధులు ఉంటే గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించవచ్చన్నారు. గ్రామాలలో నాయకులు పార్టీలకతీతంగా పని చేస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. రానున్న వర్షాకాలంలో కాలువల పూడికతో లోతట్టు ప్రాంతాలకు ముంపు వాటిల్లకుండా ఉండేందుకై క్లీన్ కోవూరు పేరిట పూడికతీత తొలగింపు కార్యక్రమం చేపట్టానన్నారు. ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో తన ఎన్నికల నినాదమైన అవినీతిరహిత, వివాదరహిత కోవూరు సాధిస్తానన్నారు. ఎన్నికల సందర్భంగా తన దష్టికి వచ్చిన వాటర్ ప్లాంట్ల హామీలను సాధ్యమైనంత త్వరలో కార్యరూపం దాల్చేలా చూస్తానన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజా సేవలో తరించాలన్నదే తన ఆశయమన్నారు. అనంతరం లేగుంటపాడు హైస్కూలులో వేమిరెడ్డి దంపతులు విద్యార్థులకు విద్యా కిట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజ గోపాల్ రెడ్డి, వేగూరు సర్పంచ్ అమరావతి, కోవూరు ఎంపిపి తుమ్మలపెంట పార్వతి, టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మండలాధ్యక్షుడు ఇంత మల్లారెడ్డి, మండల కార్యదర్శి ఎంపిటిసి సభ్యులు యద్దలపూడి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధికి చేయూతనివ్వాలని వినతి



సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డికి వినతినిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి
వెనుకబడి ఉన్న ఉదయగిరి ప్రాంతం అభివృద్ధికి చేయూతను ఇవ్వాలని సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని ఉదయగిరి ఉద్యమనేతలు కోరారు. బుధవారం నెల్లూరులోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఉదయగిరి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కె.వేణుగోపాల్ ఖాజా ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఉదయగిరి ప్రాంతం పాలకుల నిరాదరణతో వెనకబాటుకు గురైందని, ఇకనైనా అభివృద్ధి పథం వైపునకు అడుగులు పడేందుకు జిల్లా సీనియర్ నాయకులుగా తోడ్పాటు అందించాలని సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డిని కోరారు. నెల్లూరు, ప్రకాశం, కడప జిల్లాల్లోని వెనబడిన 21మెట్ట మండలాలను కలిపి ఉదయగిరి జిల్లాగా చేయాలని కోరారు. దశాబ్దాలుగా సోమశిల హై లెవెల్ కాలువగాని, వెలుగొండ ప్రాజెక్ట్ గాని పూర్తికాలేదన్నారు. తాగు, సాగునీరు లేక మెట్టప్రాంత ప్రజలు అనాదిగా ఇక్కట్ల పాలవుతున్నారని ఆయన దృష్టికి తెచ్చారు. విద్య, వైద్య, రవాణా తదితర సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెనుకబడిన ప్రాంతాన్ని జిల్లా చేయడం ద్వారా శీఘ్ర అభివృద్ధి సాధ్యపడుతుందని వారు కోరారు. జిల్లా అవశ్యకతపై సోమిరెడ్డి సానుకూలంగా స్పందించారు.నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జిల్లా ఉద్యమకారులు ఓంకారం శ్రీనివాసరాజు, దశరథరాములు పాల్గొన్నారు.

ముగిసిన సర్పంచ్, కార్యదర్శుల శిక్షణ



ప్రజాశక్తి-ఉదయగిరి : మూడు రోజులపాటు జరుగుతున్న సర్పంచ్‌లు కార్యదర్శుల శిక్షణ తరగతులు బుధవారంతో ముగిసినట్లు ఇఒపిఆర్‌డి తెలిపారు. స్త్రీ శక్తి భవన్‌లో 12వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జరుగుతున్న మండలస్థాయి శిక్షణలు ముగిశాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 17 పంచాయతీల్లో శానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, జిపిడిపి, వీధిదీపాల నిర్వహణ అంశాలపై మూడు రోజులపాటు కార్యదర్శులు, సర్పంచ్‌లకు శిక్షణ ఇచ్చామన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలపై సర్పంచ్‌లకు, కార్యదర్శు లకు క్విజ్ పోటీలు నిర్వహించి శిక్షణ పొందిన వారికి శిక్షణ ధ్రువీకరణ పత్రాలు అందజేశామన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-కావలి : కలకత్తాలోని ఆర్జికర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో పీజీ రెండో సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థినిని అత్యంత దారుణంగా హింసించి, అత్యాచారం చేసి హత్య చేసిన నేరస్థులపై కఠిన చర్యలు చేపట్టాలని స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఎల్.శ్యామల డిమాండ్ చేశారు. 36 గంటలు పాటు డ్యూటీ చేసి, విశ్రాంతి కోసం వెళ్లిన జూనియర్ డాక్టర్‌పై హాస్పిటల్ ఆవరణలోని సెమినార్ హాల్లోనే ఈ ఘోరమైన దురాగతానికి పాల్పడ్డారంటే మహిళల భద్రత ఎంత ప్రశ్నార్థకంగా ఉందో అర్థమవుతుందన్నారు. నిరంతరం ప్రమాదాల అంచున ఎలాంటి రక్షణ లేని వాతావరణం మధ్య మహిళలు పని చేస్తున్న కఠిన వాస్తవంతో పాటు, మహిళలకు ఎలాంటి రక్షణా కల్పించలేని పాలకుల ఘోర వైఫల్యం మరొక్కసారి వెల్లడైందన్నారు. జరిగిన ఈ దుర్మార్గంపై దేశవ్యాప్తంగా వైద్య విద్యార్థులు తీవ్రమైన భయాందోళనలను, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎక్కడికక్కడ ఎమర్జెన్సీ విధులను బహిష్కరించి ఆందోళనలు సాగిస్తున్నారు. ఎప్పుడైనా ఎక్కడైనా తమపై దాడి జరగడానికి అవకాశం ఉందని, తమకు హాస్పిటల్స్‌లో సరైన రక్షణ వ్యవస్థలు లేవని, రక్షణ కల్పించాలని ప్రభుత్వాలను బాధితులను డిమాండ్ చేస్తున్నారన్నారు. హాస్పిటల్స్‌లో నైట్ డ్యూటీలు చేసేవాళ్లు ఒక బిల్డింగ్ నుంచి వేరే బిల్డింగ్‌కు వెళ్లాలంటే సరైన రక్షణ లేని పరిస్థితి ఉందన్నారు. 24 గంటలు, 36 గంటలు పనిచేస్తున్న వైద్యులకు విశ్రాంతి తీసుకోవడానికి సరైన వసతులు లేవన్నారు. మహిళా డాక్టర్లు, మహిళా ఉద్యోగుల రక్షణ కోసం ప్రత్యేకమైన చర్యలేమీ ప్రభుత్వాలు చేపట్టడం లేదని తెలిపారు. హాస్పిటల్ నిర్వహణకు సంబంధించి వివిధ విభాగాలతోపాటు సెక్యూరిటీ విభాగం కూడా ప్రయివేట్ వ్యవస్థ చేతిలోనే ఉందన్నారు. కార్పొరేటు శక్తులకు అనుకూలంగా విధానాల్ని అమలు చేస్తున్న పాలకులు ప్రభుత్వ వైద్య వ్యవస్థపై దారుణమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ అంశాలన్నీ కూడా ప్రభుత్వ హాస్పిటళ్లలో అభద్రతా వాతావరణానికి, డాక్టర్లపై దాడులకు కారణంగా ఉన్నాయన్నారు. కాబట్టి ఇలాంటి ఘటనలు జరగకుండా మహిళా వైద్యుల, ఉద్యోగుల రక్షణ కోసం ప్రభుత్వాలు నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఘటనలు జరిగినప్పుడు మాత్రమే ప్రభుత్వాలు స్పందించడం కాకుండా మహిళలపై హింసాత్మక దాడులకు కారణమవుతున్న నేర వ్యవస్థలను అరికట్టడానికి నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. పని ప్రదేశాల్లో మహిళల రక్షణ కోసం నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

నేడు చికెన్, మటన్ షాపులు బంద్

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు సందర్భంగా గురువారం బుచ్చి నగర పరిధిలోని చికెన్, మటన్, బీఫ్ షాపులను క్లోజ్ చేయాలని నగరపంచాయతీ కమిషనర్ రమణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. నగరంలోని కబేళాలతోపాటు అన్ని మాంసం దుకాణాలను మూసివేయాలన్నారు. ఎక్కడైనా మాంసం అమ్మకాలు జరిపితే భారత జంతు సంరక్షణ సంస్థ వారి సూచనలు ప్రకారము చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తలసేమియా ఆస్పత్రి ఏర్పాటు హర్షణీయం



డాక్టర్ రమ్యను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కావలి
కావలి లాంటి చిన్న పట్టణంలో తలసేమియా కేంద్రం ఏర్పాటు కావలి పట్టణానికే కాక పరిసర మండలాల ప్రజలకు, ప్రకాశం, కడప జిల్లాలోని వ్యాధి గ్రస్తులకు ఒక వరమని చెన్నయ్ అపోలో చిన్నపిల్లల రక్త సంబంధిత వ్యాధుల నిపుణురాలు డాక్టర్ ఉప్పుటూరి రమ్య పేర్కొన్నారు. కావలి రెడ్‌క్రాస్ ఆహ్వానం మేరకు ఆమె బుధవారం దాదాపు నిర్మాణం పూర్తయిన తలసేమియా డే కేర్ సెంటర్‌ను సందర్శించి, రెడ్‌క్రాస్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ ప్రముఖ రొటేరియన్ అనికేపల్లి రమేష్ రెడ్డి భారీ విరాళం, పట్టణ వదాన్యుల సహకారంతో దాదాపు రూ.50 లక్షలు వెచ్చించి, ఈ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రముఖచిన్నపిల్లల వైద్యులు డాక్టర్ శ్రీధర్ స్వచ్ఛందంగా ప్రధాన వైద్యాధికారిగా ఉండడానికి అంగీకారం తెలిపారన్నారు. కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 15వ తేదీ నుండి తలసేమియా వ్యాధి ఉన్న బాలలకు ఉచితంగా రక్తమార్పిడి ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. అనంతరం డాక్టర్ రమ్య ఉప్పుటూరిని ఘనంగా సత్కరించారు. సమావేశంలో రెడ్‌క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి, తలసేమియా కేంద్రం కన్వీనర్ కె.హరినారపరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్, నిర్వహణ కమిటీ సభ్యులు సౌందర్యదీపిక, నందనవనం సీతాలక్ష్మి, బెజవాడ ప్రసన్న కుమార్, ఐ రాజశేఖర్, టీం సేవియర్స్ ప్రణీత్, భార్గవ, సిబ్బంది పాల్గొన్నారు.

Prajasakti Telugu Daily 44th Anniversary
15th August Independence Day
ప్రజాశక్తి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం 15 ఆగస్టు 2024
44వ వార్షికోత్సవ
నెల్లూరు జిల్లా
ప్రత్యేక అనుబంధం - 8 పేజీలు
Advt Feature

నేడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

హాజరుకానున్న మంత్రి పి. నారాయణ



ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులను ఘనంగా నిర్వహించడానికి అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. నూతనంగా ప్రభుత్వం ఏర్పాట్లు, కొత్తగా కలెక్టర్, జెసి, కార్పొరేషన్ కమిషనర్ రావడంతో ప్రత్యేకంగా అందరూ అధికారులు ప్రతిష్టాత్మకంగా చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంత్రి పి. నారాయణ ఈ వేడుకులకు ముఖ్య అతిథిగాహాజరుకానున్నారు. ఆయన ఉదయం 9 గంటలకు స్థానిక పోలీస్ పెరెడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. వందన స్వీకరణ చేస్తారు. కలెక్టర్ ఓ. అనంద్, ఎస్‌పి, జి. కృష్ణకాంత్, అతిథులుగా హజరు కానున్నారు. పోలీసు వందనం, శకటాల ప్రదర్శిన, విద్యార్థుల నృత్యాలు, ఎన్‌సిసి క్యాడెట్స్ కవాతు, ఉద్యోగులు పోత్సహబహు మతులు అందజేయడానికి ఏర్పాట్లు చేశారు. కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని కలెక్టర్ ఓ. అనంద్ ఆవిష్కరించనున్నారు. ఎస్‌పి కార్యాలయంలో ఎస్‌పి కృష్ణకాంత్ తదితరులు ఘనంగా స్వాతంత్ర దినోత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేసుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ పాటికే ఘర్ తిరంగా.. ర్యాలీలతో విద్యార్థుల చేపట్టిన ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకున్నాయి. నేడు జరగనున్న ప్రధాన స్వా తంత్ర్య దినోత్సవ పండుగ వేడుకలు అంబరాన్నంటనున్నాయి.



విద్యుత్ కాంతులతో విరాజిల్లుతున్న కలెక్టరేట్

విస్తృత స్థాయిలో 'నారాయణ' వైద్య సేవలు

నారాయణ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాద్ రెడ్డి



ప్రజాశక్తి-నెల్లూరు

గడిచిన రెండున్నర దశాబ్ధాల కాలంలో జిల్లాలోని చుట్టు ప్రక్క ప్రాంతాల ప్రజానీకానికి 'నారాయణ' వైద్య సంస్థల సేవలను విస్తృతం చేసినట్లు వైద్య శాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ప్రజాశక్తి వార్షికోత్సవాన్ని పురస్కరించి వారిని ప్రజాశక్తి పలకరించింది. ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్లో అందుతున్న వైద్య సేవలను ఆయన క్లుప్తంగా వివరించారు.



నారాయణ మెడికల్ హాస్పిటల్

నారాయణ వైద్య సంస్థలు ఒక్క నెల్లూరు జిల్లాకే పరిమితం కాకుండా జిల్లాలోని చుట్టుపక్కల ఉన్న జిల్లా ప్రజలకు సుపరిచితమని ఆ వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నామన్నారు. నారాయణ వైద్య విద్యాసంస్థలు, నారాయణ విద్యాసంస్థల ద్వారా 1999వ సంవత్సరంలో గుర్తింపు పొందాయన్నారు. క్రమక్రమంగా ఆడుగులు వేస్తూ ప్రాథమిక, విద్య నుంచి ప్రొఫెషనల్ కోర్సులతో సరిపెట్టుకోకుండా వైద్య కళాశాల సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలను స్థాపించి ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వైద్య విద్యా సంస్థలు రకరకాలైన వృత్తి, వైద్య, విద్య కోర్సులను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. నారాయణ వైద్య విద్య సంస్థలు మెడికల్ కాలేజీ, డెంటల్ కాలేజ్, ఫిజియోథెరపీ కాలేజ్, ఫార్మసీ కాలేజీ, నర్సింగ్ కాలేజ్, పారా మెడికల్ కోర్సులలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. నారాయణ వైద్య విద్యా సంస్థలను 134 ఎకరాల సువిశాలమైన ప్రాంతంలో స్థాపించి ప్రజలకు సేవలందిస్తున్నామన్నారు. నేటి రోజుల్లో వైద్యం అంటే అందని ద్రాక్ష అనేది ప్రతిఒక్కరి భావన. అయితే ఆ ఆలోచనకు అడ్డుకట్ట వేసి మహానగరాలల్లో లభించే వైద్య సేవలను నామమాత్రపు ఖర్చులతో ప్రజలకు అందిస్తున్నామన్నారు. తమ వైద్యశాలలో నాణ్యమైన వైద్యసేవలు, అందుకు తగిన విధంగా ఆధునిక ఉపకరణాలు, అనుభవజ్ఞులైన డాక్టర్లు, ప్రణాళికాయుత సిబ్బందిని అందు బాటులో ఉంచి వైద్య సేవలందిస్తున్నామని చెప్పేందుకు గర్వపడుతున్నామన్నారు.

1668 పడకలు వైద్యశాల నారాయణ మెడికల్ కళాశాలకు

1668 పడకలు కలిగి, 27కు పైగా జనరల్, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఒకే చోట కలిగి అత్యాధునిక పరికరాలతో, వసతులతో అత్యున్నతమైన వైద్య సేవలను అందిస్తున్నట్లు వారు తెలిపారు. 24 అత్యంత అధునాత ఆపరేషన్ థియేటర్లును కలిగి 24X7 సేవలతో, నైపుణ్యం, అంతకు మించి అనుభవం కలిగిన వైద్య బృందం, సేవాభావం కలిగిన నర్సింగ్ ఇతర పారామెడికల్ సిబ్బందితో రోగులకు సేవలందిస్తున్నట్లు తెలిపారు. సరైన చికిత్సలు అందజేసేందుకు ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ ఎంతో ముఖ్యమని అందుకోసం అత్యాధినిక వసతులతో ఎన్‌ఎబిఎల్ గుర్తింపు పొందిన అల్ట్రామోడరన్ ల్యాబోరేటరీ, 3 టెస్లా ఎమ్మార్రై, 128 స్లైస్ సిటీ స్కాన్, బిఎండి, అల్ట్రా సౌండ్‌స్కాన్, టిఫా స్కాన్, 4డి స్కాన్, డాప్లర్ స్టడీ, అన్ని రకాల ఎక్స్‌రేలు, రేడియో డయాగ్నస్టిక్ రిపోర్టింగ్ సిస్టమ్ సదుపాయాలు ఉన్నాయన్నారు. అన్ని రకాల ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా క్యాష్‌లెస్ సదుపాయం, ఐ.సి.యు ఆన్ వీల్ అంబులెన్స్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

నారాయణ' హాస్పిటల్ ప్రత్యేకతలు

ఇండియాలో ఎఫ్.డి-20 క్లారిటీ క్యాథల్యాబ్ కలిగిన ఏకైక వైద్యశాల నారాయణ అన్నారు. జీవన్ ధాన్ ద్వారా గుర్తింపు కలిగి అత్యధిక కిడ్నీ మార్పిడీలు విజయవంతంగా చేసిన వైద్యశాల తమదే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న వైద్య సేవా పథకంలో రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రయివేటు చుకుని హాస్పిటల్లో నారాయణ ఆగ్రగామిగా ఉందన్నారు. న్యూరోసైన్స్ విభాగంలో 3 టెస్లా, ఎం.ఐ. వీడియో ఈ ప్రత్యేకమైన ట్రెయిన్ స్ట్రోక్ యూనిట్ ఎండోస్కోపిక్ న్యూరోసర్జరీలు, న్యూరో నావిగేషన్ ద్వారా మెదడు సంబంధిత సమర్థవంతంగా వేయగలిగిన సదుపాయం ఉందన్నారు. మెడికల్ సర్జికల్ గ్యాస్ట్రో విభాగంలో అత్యాధునిక 0.5 మీ.మీ. ఎండోస్కోప్ సదుపాయం, వ్యాపానాని ద్వారా పాంక్రియాస్, లివర్, తదితర చేయగలిగి శస్త్ర చికిత్సలు నైపుణ్యంగా ఎళ్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు. జాయింట్ రీప్లేస్‌మెంట్‌లు నైపుణ్యంతో చేయగిలిన వైద్య బృందం తమ ఆసుపత్రిలో ఉందన్నారు.

అందుబాటులో ఉన్న విభాగాలు

జనరల్ మెడిసిన్, జనరల్ సర్జర్, ఆర్థోపెడిక్స్, పిడియాట్రిక్స్, గైనకాలజీ, రెస్పిరేటరీ మెడిసిన్, డెర్మటాలజీ, సైకియాట్రి, ఈ.ఎన్.టి, ఆప్తమాలజీ, యాక్సిడెంట్ అండ్ ఎమర్జెన్సీ, ఫిజియోథెరపీ, డెంటల్, కార్డి యాలజీ, కార్డియోథోరాసిక్ సర్జరీ, నెఫ్రాలజీ, యూరాలజీ, ఆంద్రాలజీ, నియోనెటాలజీ, న్యూరాలజీ, న్యూరో సర్జరీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, ప్లాస్టిక్ అండ్ కాస్మొటిక్ సర్జరీ, ఎండోక్రైనాలజీ విభాగాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

సామాజిక బాధ్యత

ఈ వైద్య ఆరోగ్య సేవలు ఒక సామాజిక బాధ్యతగా భావించే తమ సంస్థ ఈ సేవలను వివిధ రకాలుగా విభజించి అందిస్తున్నట్లు వారు తెలిపాడు. ఆవి 1. నారాయణ ఆరోగ్యమన్ను పథకం, 2 నారాయణ మాతృసేవా పథకం, 3. నారాయణ శిశు సంరక్షణ పథకం, 4.ఎస్.టి.ఆర్ వైద్య సేవా పథకం (ఆరోగ్యశ్రీ), 5.జిల్లా అంధత్వ నివారణ సంస్థ (డిబిపిఎస్), 6.ఉచిత వైద్య శిబిరాలు,7.ఉచిత రవాణా సౌకర్యం, 8.దత్తత, 9.మారుమూల ప్రాంతాలలో శిబిరాలు, 10.మొబైల్ హాస్పిటల్, 11.పాఠశాల విద్యార్థులకు వైద్యసేవలు, 12 వైద్య నారాయణం పుత్రిక.

నారాయణ ఆరోగ్యమస్తు పథకం

జిల్లా ప్రజలకే కాకుండా పరిసర జిల్లాలైన ప్రకాశం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాల నుంచి అనేక మంది వివిద వర్గాల ప్రజలకు అధునిక వైద్య సదుపాయాలు కలిగిన నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. నారాయణ ఆరోగ్నమస్తు పథకం ద్వారా సాధారణ వ్యాధులకు మాత్రమే కాకుండా కొన్ని ప్రత్యేకమైన వ్యాధులకు కూడా ఆధునిక చికిత్సను 2014 జనవరి 6వ తేదీ నుంచి అమలు చేస్తున్నామన్నారు. ఈ పథకం ద్వారా నారాయణ జనరల్ హాస్పిటల్లో అవుట్ పేషంట్లుగా, ఇన్‌పేషంట్లుగా ప్రతి విభాగంలో సాధారణ వ్యాధులు, సాధారణ శస్త్ర చికిత్సలు, కాన్పులు, గర్భకోశ వ్యాధులు, కీళ్ళ, ఎముకల వ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులు, చిన్నపిల్లల వ్యాధులు, కంటి వ్యాధులు, చెవి, ముక్కు వ్యాధులు, చర్మ వ్యాధులు, మానసిక వ్యాధులకు వివిధ రకాలైన వైద్య పరీక్షల సేవలు పొందుతున్నారన్నారు. ఈ పథకాన్ని రెండు తెలుగు రాష్ట్రాలలో ఉండే ప్రయివేటు మెడికల్ కాలేజ్ హాస్పిటల్స్‌లో ఒక నారాయణ హాస్పిటల్ మాత్రమే ప్రత్యేకంగా అందిస్తోంది.

నారాయణ మాతృసేవా పథకం

నారాయణ వైద్యశాలలో నారాయణ మాతృసేవా పథకంలో పేద, మధ్యతరగతి వివిధ వర్గాల గర్భిణులకు ఒక సంజీవని లాంటిదన్నారు. ఈ పథకాన్ని డాక్టరు పొంగూరు నారాయణ తల్లి పొంగూరు సుబ్బమ్మ 2016వ సంవత్సరం డిసెంబరు నెలలో ప్రారంభించారు. నాటి నుంచి ఈ పథకం విజయవంతంగా తమ వైద్యశాలలో అమలు చేస్తున్నాం. ఈ పథకం ద్వారా గర్భం దాల్చిన రోజు నుంచి కాన్పు అయ్యే వరకు ప్రతి దశలో ఉచితంగా వైద్యసేవలందిస్తున్నాం. తల్లి గర్భంలో ఉండే శిశువుకు ఏమైనా అవయవ లోపం ఉన్నాయా.. లేదా.. పరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేకంగా రేడియోలజిస్టు నిపుణులు అందుబాటులో ఉంటారన్నారు. ఈ పథకంలో ఇప్పటి వరకు 20వేల మందికి కాన్పులు చేశామన్నారు. ఈ పథకం ద్వారా

కాన్పు అయిన ప్రతి మహిళకు బిడ్డ పోషణ నిమిత్తం తల్లికి రూ.3వేలు నగదు అందజేస్తున్నట్లు తెలిపారు. పురిటి బిడ్డకు ఉపయోగించేందుకు పది రకాల వస్తువులు కలిగిన బేబి హెల్త్ కిట్‌ను ఉచితంగా పంపిణీ స్తున్నట్లు తెలిపారు.

నారాయణ శిశు సంరక్షణ పథకం

అప్పుడే జన్మించిన చిన్నారుల ఆరోగ్యం కోసం నారాయణ శిశు సంరక్షణ పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకంలో పురిటి బిడ్డ నుంచి 11 సంవత్సరాలు వరకు బిడ్డకు సంపూర్ణ ఆరోగ్య రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకంలో వైద్యుల ఫీజు, వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డైటీషియన్ల పర్యవేక్షణలో బిడ్డకు అందించే పోషకాహారంపై తల్లిదండ్రులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఏదైనా సందర్భంలో తీవ్ర అనారోగ్యానికి గురైన సమయంలో డాక్టరు ఫీజు, బెడ్‌ఛార్జీలు, వైద్య పరీక్షలు పూర్తిగా ఉచితంగా ఉంటాయన్నారు.

ఎన్‌టిఆర్ ఆరోగ్య శ్రీ పథకం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాతరంగా అమలు చేస్తున్న ఎన్‌టిఆర్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నారాయణ వైద్యశాల వైద్యసేవలు ఈ సంస్థకు మంచి గుర్తింపు తీసుకొచ్చాయన్నారు. ఇప్పటి వరకు 438 వైద్య శిబిరాలు నిర్వహించామని, 9,23,459 మంది అవుట్ పేషంట్లుగా నమోదైనట్లు తెలిపారు. ఇందులో 60,696 మందికి శస్త్ర చికిత్సలు, 45,456 మందికి వైద్య చికిత్సలు అందించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిందన్నారు.

25,621 మంది కళ్లకు శస్త్ర చికిత్సలు

అంథత్వ నివారణ జాతీయ పథకం ద్వారా జిల్లాలో కంటి శుక్లాల వ్యాధితో బాధపడుతున్న ప్రజలకు ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నామన్నారు. 2022 జూలై నాటికి 25,621 మంది కళ్లకు శస్త్ర చికిత్సలు నిర్వహించి వారి జీవితాల్లో వెలుగులను నింపామన్నారు.

అధ్వానంగా వెల్లంటి రోడ్డు






ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు రూరల్ మండలంకు చెందిన నెల్లూరు - వెల్లంటి రోడ్డు అత్యంత దారుణంగా, అధ్వానంగా తయారైంది. ఎక్కడికక్కడ గుంతలు ఏర్పడడంతో ఆ రోడ్డు మార్గంలో ప్రయాణించాలంటేనే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నిత్యం ఆ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలియజేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు సైతం తమ బైక్‌లు రిపేర్‌లకు, పంక్చర్‌లకు గురవడంతో ఆఫీస్‌లకు, పనులకు సరైన సమయానికి వెళ్లలేక పోతున్నామని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలకు సైతం గురవుతున్నట్లు తెలుపుతున్నారు. ఆటోల్లో ప్రయాణించే వారు నరకప్రాయంగా ఉందంటున్నారు. నిత్యం ఆ రోడ్డుపై ప్రయాణించే అధికారులు, రాజకీయ నాయకులు పట్టీపట్టనట్లు చూస్తున్నారే తప్ప రోడ్డు నిర్మాణానికి కనీస చర్యలు లేకుండా పోయాయని స్థానిక గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు, రాజకీయ నాయకులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించి, వినతిపత్రాలు అందజేసినా ఏమాత్రం చొరవ లేదని స్థానిక గ్రామాల ప్రజలు తెలియజేస్తున్నారు. ఎన్నోసార్లు ప్రతికల్లో ప్రచురించినా కనీస స్పందనలు లేవన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయే గానీ, రోడ్డు నిర్మాణం మాత్రం జరగడం లేదంటున్నారు. రూరల్ నియోజకవర్గానికి వరుసగా మూడు సార్లు ఎంఎల్‌ఏగా గెలిచిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అయినా రోడ్డు నిర్మాణం చేపట్టాలని బాధిత గ్రామాల ప్రజలు కోరుతున్నామని తెలియజేస్తున్నారు.

జైలుశిక్ష అనుభవించిన తొలి జర్నలిస్టు 'గాడిచర్ల'



తాను రచించిన వ్యాసాల కారణంగా మూడు సంవత్సరాలకు పైగా కఠిన కారాగార శిక్షను అనుభవించిన జర్న లిస్టు గాడిచర్ల హరిసర్వోత్తమ రావు. రాయలసీమ ప్రాంతంలో జన్మించిన గాడిచెర్ల మద్రాసు (చెన్నై) విద్యాలయంలో ఎంఎ పట్టా పొందారు. తరువాత రాజమండ్రిలో ఉపాధ్యాయ శిక్షణ పొందుతూనే వందేమాతరం ఉద్యమంలో పాల్గొన్నారు. 'స్వరాజ్య' పత్రికలో 'విపరీత బుద్ధి' అనే శీర్షికతో "అరెరె ఫరంగీ క్రూరవ్యాఘ్రమా, నిష్కారణంగా నీవు ముగ్గురు భారతీయులను ఒక్కసారిగా పొట్టను పెట్టుకుంటివి గదా!" అంటూ తమిళనాడులో జరిగిన పోలీసుల కాల్పులను ఖండిస్తూ ఒక వ్యాసం రాశారు. దీనితోపాటు "సాత్విక ప్రతిఘటన–నిష్ఫలత్వం' పేర అప్పట్లో బెంగాల్‌లో ప్రవేశపెట్టిన "రాజద్రోహకర సభల చట్టాన్ని" నిరసించుతూ మరో వ్యాసాన్ని రాశారు. "యుద్ధం అనివార్యం" అనే రీతిలో "మాతృ సందర్శనం– రాబోవు యుద్ధం" వ్యాసాన్ని కూడా రాశారు. మూడు వ్యాసాలూ బ్రిటీష్ పాలకులకు ఆగ్రహం కలిగించాయి. హరిసర్వోత్తమరావుపై రాజద్రోహం నేరాన్ని మోపుతూ 1908 జూన్ 18వ తేదీన అరెస్టు చేశారు. కృష్ణాజిల్లా సెషన్స్ జడ్జి ఆరు నెలల జైలుశిక్షను విధించాడు. ఆయన చేసిన రాజద్రోహ నేరానికి కింది కోర్టు విధించిన శిక్ష ఏ మాత్రం చాలదని హైకోర్టు మూడు సంవత్సరాలకు శిక్షను పెంచింది. జైలులో ఆయన అత్యంత బాధాకరమైన నిర్బంధ విధానాన్ని అనుభవించారు.

రాజద్రోహం నేరం కింద ఇంతటి దారుణ జైలు శిక్షను అనుభవించిన హరిసర్వోత్తమరావు గారితో మాట్లాడటానికి అనేకమంది భయపడిన రోజులవి. తొలి తెలుగు దినపత్రికను ప్రారంభించిన కాశీనాథుని నాగేశ్వరరావుగారు ఆయనను 'ఆంధ్రపత్రిక' దినపత్రికకు మొదటి సంపాదకుడుగా నియమించే సాహసానికి సిద్ధపడ్డారు. అప్పట్లో దత్త మండలాల పేర వాడుకలో వున్న ప్రాంతానికి రాయలసీమ అన్న పేరును ప్రచారం చేసింది గాడిచెర్లే. అలాగే 'ఎడిటర్' అన్న ఇంగ్లీషు పదాన్ని తెలుగులో "సంపాదకుడు" అని మొదట వాడినది కూడా ఆయనే.

ఆ తరువాత కాలంలో ఆయన క్రియాశీల రాజకీయాల నుండి విరమించి గ్రంథాలయ ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేశారు. ఆంధ్ర గ్రంథాలయోద్యమ కార్యాలయానికి విజయవాడలో హరిసర్వోత్తమరావు భవనం అని నామకరణం చేశారు.

సామాన్యులకు సైతం 'ఎనెల్' వైద్యం

- గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ కులారి నాగేంద్ర ప్రసాద్



ప్రజాశక్తి-నెల్లూరు

ప్రస్తుత రోజుల్లో ఎక్కడ చూసినా.. గుండె సంబంధిత వ్యాధులు, మరణాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఎక్కడైనా సరే.. సామాన్యులు గుండె సంబంధిత వ్యాధులను చూపించాలంటే ఎక్కువ డబ్బులుంటేనే అనే ఆలోచనతో ఉంటారు. చిన్నచిన్న హాస్పిటల్‌లో అయితే కుదరదు. పెద్దపెద్ద హాస్పిటల్‌లోకి వెళ్లాలంటే అక్కడ ఎక్కువ డబ్బులు అయిపోతాయేమో అనే ఉద్దేశంతో భయపడుతుంటారు. అలాంటి పరిస్థితులను అధిగమించేలా.. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ వంటి పథఖాలు లేనప్పటికీ సామాన్యులకు సైతం అందుబాటులో గుండె సంబంధిత వ్యాధులను నయం చేసే విధంగా సూపర్ స్పెషాలటీ డాక్టర్‌లతో వైద్యం అందిస్తున్న ఘనత 'ఎనెల్' హాస్పిటల్‌లో ఉంది. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కులారి నాగేంద్రప్రసాద్ మాటల్లో..


జిల్లాలో ప్రతి వందమందిలో ఐదుగురు హృద్రోగ సమస్యతో బాధపడుతున్నారు. సమతుల ఆహారం తీసుకోకవడం, రోజులో కనీసం అరగంట నడవలేకపోవడం, మద్యపానం, ధూమపానం వ్యసనాలు, హృద్రోగానికి కారణాలు. అధిక రక్తపోటు, మధుమేహంతో పాటు తీవ్రమైన ఒత్తిడికి గురవడం జన్మపరమైన కారణాలు ప్రాథమిక స్థాయిలో గుర్తించ లేకపోవడం గుండెకు ముప్పుగా పరిణమిస్తున్నాయి. అలాంటి వాటికి సరైన వైద్యం అందించేందుకు తమ హాస్పిటల్‌లో చికిత్సను అందిస్తున్నాం.



లయ తప్పుతుంది.. :

గతంలో 60యేళ్ళు పైబడిన వారిలో కనిపించే గుండె నొప్పి ఇప్పుడు చిన్న వయసులోనూ సర్వసాధారణమైంది. మద్యం ధూమపానానికి బానిసలై యువకుల్లోనూ ఎక్కువగా కనిపిస్తుంది. బాధితుల్లో 50 యేళ్ల లోపు వారు 50 శాతం ఉండగా, 40 యేళ లోపు వారు 25 శాతం మంది ఉండడం ఆందోళన కలిగిస్తుంది. దేశవ్యాప్తంగా ఏటా 50లక్షల మంది హృద్రోగ సమస్యతో బాధపడుతుండగా సింహపురిలో ఈ సంఖ్య 100లో నమోదవుతుండడం ప్రమాదం తీవ్రతను తెలుపుతుంది. జిల్లాలో 18మంది వరకు ప్రముఖ కార్డియాలజిస్టులు ఉండగా ఒక్కొక్కరి వద్దకు రోజుకు సరాసరిన 40 మంది వరకు ఏదో ఒక గుండె సమస్యతో వస్తున్నారు. అంటే రోజుకు సుమారు 800మంది వస్తుండగా వీరిలో 300 మంది వరకు గుండె సంబంధించిన వ్యాధులతో బాధపుడుతున్న వారే. బాధితుల్లో సగానికి పైగా 40యేళ్ల లోపు వారే ఉంటున్నారు. మహిళ్లలోనూ గుండె సమస్యతో బాధపడే వారి సంఖ్య పెరుగుతుంది. గతంలో ఈ చికిత్సకు చెన్నయ్, బెంగళూరు వంటి నగరాలకు వెళ్లేవారు. ప్రస్తుతం నెల్లూరులోనే సేవలు అందుబాటులో ఉన్నాయి. ఫ్రోక్షనల్ ఫ్లో రిజర్వ్ (ఎఫ్ఎఫ్ఆర్), ఇంట్రా వాస్కులర్ అల్ట్రా సౌండ్ (ఐవియుఎస్) ఆప్టికల్ కోర్సెన్ టోమోగ్రఫీ (ఒసిటి) పరికరాలు ద్వారా నిర్ధారణ చికిత్సలు చేస్తున్నాం. వ్యాధి లక్షణాలపై అవగాహన ఉండడం క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుంటే మరణం ముప్పు తప్పించుకోవచ్చు.

కొత్త తరహా పత్రికలను అందించిన తాపీ ధర్మారావు



తాపీ ధర్మారావు, రచయిత

ప్రముఖ సాహితీవేత్తగానూ, చక్కని సినీ రచయితగానూ ప్రఖ్యాతి చెందిన 'ఆంధ్రవి శారద' తాపీ ధర్మారావుగారు కొత్త తరానికి కావలసిన కొత్త తరహా తెలుగు పత్రికలను అందించిన మేటి పాత్రికేయుడు. ఆయన అనేక పత్రికలకు సంపాదకత్వ బాధ్యతలను నిర్వహించిన సాహితీ పాత్రికేయుడు. నేటి ఒరిస్సాలోని బరంపురంలో 1887లో జన్మించిన తాపీవారు కందుకూరి వీరేశలింగం ప్రభావంతో సంఘ సంస్కరణకాంక్ష వ్యక్తం చేశారు. తొలుత గ్రాంథిక భాష పట్ల మొగ్గు చూపారు. మద్రాసులోని పచ్చయప్ప కళాశా లలో 1909లో బిఏ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడైన ఆయన 1912లో కొండెగాడు అనే పత్రికను నిర్వహించారు. ఆ తరువాత జస్టిస్ పార్టీ అధికార పత్రిక సుమదర్శిని ఎడిటర్‌గా నియమితులయ్యారు. రాజకీయాలను సాహిత్యాన్ని సముచిత రీతిలో కలగలిపేవారు. ఆ తరువాత పిఠాపురం రాజు స్థాపించిన పీపుల్స్ పార్టీ తరపున ప్రారంభించిన జనవాణి పత్రికను సంపాదకుడిగా వ్యవహరించారు. ఆ పత్రికను పూర్తిగా వ్యవహారిక తెలుగులో నిర్వహించిన తొలి సంపాదకుడాయన. జనవాణి ద్వారా ఆయన ఎన్నో ప్రయోగాలు చేశారు. విదేశీ పత్రికలను సేకరించి, వాటి స్ఫూర్తితో తెలుగు పత్రికకు అనువైన పద్ధతిని రూపొందించేవారు. ముఖ్యంగా గ్రాంథిక భాషను పూర్తిగా విడనాడి జనం నిత్యం పలికే భాషను పత్రికలో ప్రవేశపెట్టారు. ఆ పత్రికలోనే నార్ల వెంకటేశ్వరరావు న్యూస్ ఎడిటర్‌గా పూర్తిస్థాయి పాత్రికేయుడిగా అభివృద్ధి చెందారు. జనవాణి మూతపడిన తరువాత తన అభిప్రాయాలను వెలిబుచ్చేందుకు కాగడా పేరుతో ధర్మారావు ఒక వారపత్రికను నిర్వహించారు. అది రెండేళ్ల మాత్రమే నడిచింది. కొన్నాళ్లకు జనవాణి పేరిట వారపత్రికను ప్రారంభించారు. అది కమ్యూనిస్టు తదితర అభ్యుదయ శక్తులపై తీవ్ర నిర్బంధ విధానం సాగుతున్న కాలం. అలాంటి పరిస్థితుల్లో జనవాణి పత్రికకు, అంతకుముందు ప్రజాశక్తి దినపత్రికలో పని చేసిన తన కుమారుడు మోహనరావు, బొమ్మారెడ్డి గార్లు ఉప సంపాదకులుగా నియమించి, ప్రగతి శీల పత్రికగా వెలుగొందడానికి అవకాశం కల్పించారు. కాటూరు ఎలమర్రుల్లో జరిగిన ఘోర దురంతాలను బట్టబయలు చేయడానికి, కమ్యూనిస్టు తదితర అభ్యుదయకారుల కార్యకలాపాల ప్రచురణకు అవకాశం కల్పించారు.'కొండెగాడు' 'కొత్వాల్ సండేహి' అనే మారు పేర్లతో వందలాది వ్యాసాలను రాసేవారు. ఆయన రచించిన పలు విమర్శనాత్మక గ్రంథాలు- దేవాలయాల మీద బూతు బొమ్మలె ందుకు?, పెళ్ళి-దాని పుట్టుపూర్వోత్తరాలు, కొత్త పాళీ, ఇనుప కచ్చడాలు వంటి గ్రంథాలను తెలుగు ప్రజలకు అందించారు. మాలపల్లి, రెంతుబిడ్డ, వంటి సాంఘీక ప్రయోజనం గల చలనచిత్రాలకు సంభాషణలూ రాశారు. ప్రథమాంధ్ర అభ్యుదయ రచయితల మహాసభకు అధ్యక్షత వహించారు.

స్వైన్ ఫ్లూ నివారణకు అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి-నెల్లూరు

వర్షాకాలం వస్తుంటే జనాలకు ఒకింత భయం. సీజనల్ వ్యాధులు చుట్టుముడుతాయి. డెంగీ స్వైన్‌ఫ్లూ, మలేరియా టైపాయిడ్ వంటి జ్వరాలు ప్రబలే అవకాశముంది. ముఖ్యంగా ఇదేకాలంలో స్వైన్‌ఫ్లూ కూడా ప్రజలను భయకంపితులను చేస్తుంటుంది. ఈ నేపథ్యంలో దాని బారిన పడకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరముంది. స్వైన్‌ఫ్లూ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చిన్న పిల్లల హాస్పిటల్ ఎమ్‌డి డాక్టర్ మాదాల రాజేష్‌ను ప్రజాశక్తి ఇంటర్వ్యూ చేసింది. ఈ సందర్భంగా ఆయన స్వైన్‌ఫ్లూ నివారణకు పలు సూచనలు చేశారు. అవి ఏమిటో పరిశీలిద్దాం..

– డాక్టర్ మాదాల రాజేష్



ప్రశ్న : స్వైన్ ఫ్లూ అంటే ఏమిటీ..?

జవాబు : స్వైన్‌ఫ్లూ అనేది హిని ఇన్ ఫ్లూయింజా వల్ల వస్తుంది. ఇది పందులలో ఊపిరితిత్తుల వ్యాధిని కలుగజేస్తుంది. పందులు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో వ్యాపిస్తుంది.

ప్రశ్న : సెంట్లు అంటు వ్యాధి అవునా.. కాదా..?

జవాబు : అవును సెంట్లు అనేది అంటువ్యాధి. ఇది ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి సోకుతుంది. చాలా త్వరగా ఈ వ్యాధి సోకి వ్యక్తి దగ్గు, తుమ్ము ఇతర మార్గాల ద్వారా సోకుతుంది.

ప్రశ్న : స్వైన్‌ఫ్లూ లక్షణాలు ఏమిటీ?

జవాబు : సీజనల్ ఫ్లూలో వచ్చే లక్షణాలన్నీ ఇందులో కలుస్తాయి. జ్వరం, దగ్గు, జలుబు, గొంతు నొప్పి, ఒళ్లు నొప్పి, తలనొప్పి, చలి, నీరసం, మొదలగునవి స్వైన్‌ఫ్లూ సోకిన వ్యక్తులు డయేరియా వాంతులు ఉన్నట్లు ఆధాలున్నాయి.

ప్రశ్న : ఫోర్క్ తినడం వల్ల స్వైన్‌ఫ్లూ వస్తుందా..?

జవాబు : ఫోర్క్ తినడం వల్ల స్వైన్‌ఫ్లూ అనేది రాదు. స్వైన్ ఫ్లూ ఆహారం ద్వారా వ్యాప్తి చెందదు. శుభ్రంగా సరైన విధంగా వండిన ఫోర్క్ ఆహారం వల్ల ప్రమాదం లేదు.

ప్రశ్న : స్వైన్ ఫ్లూ సోకిన వ్యక్తి ఎప్పుడు ఇతరులకు వ్యాధిని వ్యాప్తి చేస్తాడు.?

జవాబు : వ్యాధి సోకిన ఒకరోజు నుంచి సోకిన తరువాత ఏడు రోజులు ఆపైన కూడా ఇతరులకు వ్యాపిస్తుంది. అంటే వ్యాధి సోకిన వ్యక్తి తెలుసుకునేలోపే ఇతరులకు వ్యాధి వ్యాప్తి చెందే అవకాశముంది.

ప్రశ్న : స్వైన్ ఫ్లూ వైరస్ శరీరం వెలుపల ఎంతసేపు జీవించగలదు.?

జవాబు : మిగతా వైరస్‌ల మాదిరిగానే ఇది కూడా శరీరం వెలుపల వాతావరణంలో రెండు గంటలు లేదా మరికొద్ది సేపు మాత్రమే వ్యాపించడానికి సిద్ధంగా ఉండగలదు.

ప్రశ్న : స్వైన్‌ఫ్లూ వ్యాధి సోకితే ఏం చేయాలి.?

జవాబు : స్వైన్ ఫ్లూ లక్షణాలు అయిన జ్వరం, దగ్గు, జలుబు, తుమ్ములు, గొంతునొప్పి, వాంతులు, విరోచనాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించండి. ఎవరికైనా ఫ్లూ సోకినట్లయితే ఇంట్లోనే ఉండడం వల్ల ఇతరులకు దానిని వ్యాప్తి చేయకుండా ఉండగలరు. వ్యాధి తీవ్రంగా ఉన్నట్లయితే అత్యవసర చికిత్సకు వైద్యుడిని సంప్రదించండి.

ప్రశ్న : పిల్లల్లో ఏ విధమైన ప్రమాదకర సంకేతాలు గుర్తించాలి.?

జవాబు : శ్వాస ప్రక్రియలో మార్పులు, వేగంగా శ్వాస తీసుకోవడం, కష్టంగా శ్వాస తీసుకోవడం, చర్మం రంగు మారడం, అంటే తెల్లరంగు వాళ్లు బులుగుగా, నల్లగా ఉన్నవారు బూడిద రంగులోకి మారడం వంటివి, ద్రవపదార్థాలు తక్కువగా తీసుకోవడం, మత్తుగా ఉండడం, ఎక్కువగా నిద్రపోవడం, ఎక్కువగా చిరాకుగా ఉండడం, ఎక్కువగా ఏడవడం, ఫ్లూ లక్షణాలు తగ్గిన జ్వరంతో దద్దుర్లు రావడం వంటివి లక్షణాలుగా చెపుకోవచ్చు.

ప్రశ్న : పెద్దల్లో ప్రమాదకర లక్షణాలు ఏవిధంగా ఉంటాయి.?

జవాబు : ఆయాసం, ఛాతీ నొప్పి, కడుపునొప్పి, నీరసం, మత్తుగా ఉండడం, వాంతులు వంటి వాటిని గుర్తించాలి. స్వైన్‌ఫ్లూ నివారణకు ఇన్‌ఫ్ల్యూజా టీకా వేయించాలి.

ప్రశ్న : స్వైన్‌ఫ్లూ వ్యాధి సోకకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి.?

జవాబు : మొదటగా చాలా ముఖ్యమైనది చేతులు శుభ్రపరుచుకోవడం, సరైన నిద్ర, శారీరక దృఢత్వం, నీరు ఎక్కువగా తాగడం, ఒత్తిడికి దూరంగా ఉండడం, పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం, ఫ్లూ ఎక్కువగా ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండడం వంటి జాగ్రత్తలు పాటించాలి.

ప్రశ్న : స్వైన్‌ఫ్లూకు మందులు ఉన్నాయా.?

జవాబు : ఫ్లూ నివారణకు మందులు తప్పనిసరిగా ఉన్నాయి. సిడిసి సూచనల మేరకు సెల్టిమివర్ లేదా జనమివర్ మందులు చికిత్సకు, నివారణకు అందుబాటులో ఉన్నాయి. ఈ మందులు శరీరంలో వైరస్ వ్యాప్తిని నిరోధిస్తాయి. తద్వారా సోకిన 48 గంటల లోపు చికిత్స మొదలుపెడితే వైరస్‌ను నిరోధించేందుకు అవకాశం ఎక్కువగా ఉంటుంది.

నాలుగున్నర దశాబ్ధాల ప్రజాపాత్రికేయం

తెలకపల్లి రవి

ఇటీవలి ఎన్నికలలో లౌకిక శక్తుల బలం పెరగడం, కేంద్రంలో మోడీ దూకుడుకు ప్రజలు పగ్గాలు వేయడం ప్రజాశక్తి వంటి పత్రికల కృషికి ఉత్సాహమిచ్చే పరిణామం. అయితే మతతత్వ శక్తుల ప్రమాదాన్ని గానీ, కార్పొరేట్ ఆధిపత్య వ్యూహాలను గానీ ఏ మాత్రం తక్కువ అంచనా వేయడానికి లేదు. మీడియాపై ఇవే ప్రత్యేకంగా పిడికిలి బిగిస్తున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికలలో గూగుల్ ట్రంప్‌ను బలపరుస్తున్నట్టు ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఆరోపించడం చూస్తున్నాం. ఇక అభ్యుదయ ఉద్యమాలు, సామాజిక న్యాయం కోరే శక్తుల సవాళ్లు మరెంత తీవ్రంగా వుంటాయో వేరే చెప్పాలా? అందులోనూ తెలుగు నాట ప్రాంతీయ పార్టీలు కేంద్రంలోని మతతత్వ బిజెపితో ప్రత్యక్ష పరోక్ష స్నేహానికి అర్రులు చాస్తున్న దృష్ట్యా ప్రజాస్వామ్య హక్కులను స్వేచ్ఛను కాపాడుకోవడం మరింత కీలకమవుతుంది. ఇలాంటి తరుణంలో ప్రజాశక్తి మార్గం ప్రజాస్వామ్య ఉద్యమాలకు ప్రజల శ్రేయస్సుకు మరింత ఆలంబనం అవశ్యం అవుతాయి.

ప్రజాశక్తి దిపపత్రిక దాదాపు నాలుగున్నర దశాబ్దాలు పూర్తి చేసుకుని 44వ వార్షికోత్సవ ఘట్టంలోకి ప్రవేశిస్తున్నది. అక్షరాక్షర దీక్షగా / ఆశయాలే రక్షగా / నడచి వచ్చిన దారులు / గడిచి పోయిన రోజులు...ఈ సందర్భంలో కళ్ల ముందు కదలాడతాయి. దానితో సన్నిహిత సంబంధం భాగస్వామ్యం ఉన్న వారికి పత్రిక చరిత్ర, పెరుగుదల కళ్ల ముందు కదలాడతాయి.

తెలుగులో పత్రికలు ప్రధానంగా సంఘ సంస్కరణలు, స్వాతంత్ర్య పోరాటం, వామపక్ష ఉద్యమాలు అన్న మూడు నేపథ్యాలలో తొలి అడుగులు వేశాయి. 1942లో ప్రజాశక్తి వారపత్రికగా ప్రారంభమైంది. ఆ విధంగా చూస్తే ఇది 82వ వార్షికోత్సవం కూడా. ఫాసిస్టు యుద్ధాన్ని ఖండించడంలోను, ప్రగతిశీల భావాలను వ్యాపింప చేయడంలోనూ నాటి ప్రజాశక్తి కీలక పాత్ర వహించింది. 1945లో దినపత్రికగా మారింది. సుందరయ్య, కంభంపాటి, మద్దుకూరి వంటి వారి కృషి ఇందులో ఉంది. శ్రీశ్రీ, కొడవటిగంటి కుటుంబరావు, ఉప్పల లక్ష్మణరావు వంటి సుప్రసిద్ధుల రచనలు దానిలో వచ్చేవి. గ్రాంథికం, వ్యవహారం, వాదోపవాదాల మధ్య పత్రికా భాష ఇంకా పూర్తిగా స్థిరపడని ఆ కాలంలో జన సామాన్యానికి అర్థమయ్యే విధంగా రాయడంలో ప్రజాశక్తి భాషకు ఒరవడి, భావాలకు వరిపిడి అయింది. ఇది నచ్చని ఛాందసులు పెద్ద బాలశిక్ష ఫెయిల్-ప్రజాశక్తి పాస్' అని అపహాస్యం చేశారు కూడా! 1946లో ప్రారంభమైన సాయుధ తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రజాశక్తి వాణిగా పనిచేసింది. ప్రభుత్వం 1948లో విజయవాడలోని ప్రజాశక్తి నగర్‌పై దాడి చేసి, విధ్వంసానికి పాల్పడింది. నిజాం నవాబు కూడా హైదరాబాద్ సంస్థానంలో నిషేధించాడు. నూతన స్వాతంత్ర్యం, రాష్ట్రాల ఏర్పాటు, ఎన్నికలు తదితర పరిణామాల మధ్య మళ్లీ 1951లో వారపత్రికగా పున:ప్రారంభమైంది. కొన్నాళ్ళ తర్వాత దినపత్రికగా మారి విశాలాంధ్ర పేరుతో పున:ప్రారంభమైంది. మద్దుకూరి చంద్రం, మోటూరు హనుమంతరావు తదితరులు దాని సంపాదకులుగా ప్రసిద్ధులు. ప్రజాశక్తి 1968లో వారపత్రికగా 1981 ఆగస్టు ఒకటవ తేదీన దినపత్రికగా అవతరించింది. మోటూరు హనుమంతరావు అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య సమక్షంలో నాటి సిపిఎం ప్రధాన కార్యదర్శి ఇఎంఎస్ నంబూద్రిపాద్ దాన్ని ఆవిష్కరించడం ఇంకా కళ్ల ముందు కదలాడుతున్నట్టుంది. చాలా మంది ఈ పత్రిక నడవటం కష్టమని అనేవారు. కాని సందేహాలను పటాపంచలు చేస్తూ అక్షరాయుధంగా పదునెక్కుతూ ప్రజాశక్తి ప్రస్థానం నడిచింది. అంకిత భావం గల నాయకత్వం సంపాదకులు, కార్మికులు, ఉద్యోగ సిబ్బంది సేవలు, ఉద్యమాభిమానులు పత్రిక శ్రేయోభిలాషుల అండదండలు దాన్ని నిలబెట్టాయి.

అన్ని దశల్లోనూ కీలక పాత్ర

ఈ నలభయ్యేళ్లలో అంతర్జాతీయంగానూ, దేశంలోనూ లౌకిక ప్రగతిశీల శక్తులు అనేక పోరాటాలు ఉద్యమాలు చేశాయి. అనేక ఎదురుదెబ్బలూ తగిలాయి. 1981 అఖిలపక్ష ఉద్యమం, 1982లో సిపిఎం అఖిల భారత మహాసభల మహా సమీకరణ తర్వాత 83 ఎన్నికల్లో ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చారు. 1984లో సానుభూతి పవనాలతో రాజీవ్ గాంధీ గద్దెనెక్కారు. 1990లలో సోషలిస్టు శిబిరంలో కల్లోలం చెలరేగి చివరకు 1991లో సోవియట్ యూనియన్ కూడా విచ్ఛిన్నమైంది. దేశంలో సరికొత్త ఆర్థిక విధానాలు, వాటి వెంటనంటి రాజకీయాలలో మితవాద, మతవాద దాడి మొదలైనాయి. చివరకు 1998లో బిజెపి అధికారం చేపట్టింది. రాష్ట్రంలో తెలుగుదేశం దానితో జతకట్టి మరోసారి అధికారంలోకి వచ్చి ప్రపంచబ్యాంకు విధానాలను అమలు చేయడంలో ప్రథమ పీఠిన నిలిచింది. పత్రికల మైండ్‌సెట్ మారాలని అప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతుండేవారు. ఆ సమయంలో సాగిన విద్యుత్ ఉద్యమానికి ప్రజాశక్తి ప్రాణవాయువులా సేవచేసింది. ఆ ప్రభుత్వం మారి 2004లో వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చాక భూపోరాటం వంటివి జరిగాయి. తర్వాత తెలంగాణ ఏర్పాటుకు ఉద్యమం మొదలైంది. 2014 ఎన్నికల తర్వాత రెండు రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ప్రజాశక్తి ఒరవడిలో ఉద్యమాల స్ఫూర్తితో నవ తెలంగాణ ఆవిర్భవించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ పత్రికలు తమ తమ పరిస్థితులకు అనుగుణంగా ప్రజా ఉద్యమాలకు అండగా వుంటూ ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడుతున్నాయి. రాజకీయ పరిస్థితులు ఎన్ని విధాలుగా మారి ఎన్ని సవాళ్లు వచ్చినా కర్తవ్య నిర్వహణకు చైతన్య ప్రేరణకూ అంకితం కావడంలోనే ప్రజాశక్తి విశిష్టత వుంది. కేంద్రంలోనేమో కరుడుగట్టిన మతతత్వం, కార్పొరేట్ తత్వం సామ్రాజ్యవాద అనుకూలతల కలయికగా మోడీ ప్రభుత్వం కొలువుతీరింది. ఈ దశలన్నిటా ప్రజాశక్తి ప్రజల

కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం వేదికగా నిలిచింది. నిలుస్తోంది. ప్రత్యామ్నాయ జర్నలిజానికి ప్రతిరూపమైంది.

సోవియట్ విచ్ఛిన్నంతో చరిత్రాంతాన్ని గురించిన సిద్ధాంతాలు చెలరేగుతున్నప్పుడు ప్రజాశక్తి సోషలిజం భావన అజేయమని చెప్పగలిగింది. ప్రపంచీకరణ వేదమంత్రంలా మార్మోగుతున్నప్పుడు ప్రత్యామ్నాయ పోరాటాలను ముందుకు తెచ్చింది. 1990ల తర్వాత నుంచి మతోన్మాదం మంటలు పెడుతున్నప్పుడు లౌకిక పతాకం ఎగరేయడంలో నిర్భయంగా నిలబడింది. ఇవి చిన్న విషయాలు కాదు. ఆశయ బలమే ప్రజాశక్తికి ఆ శక్తినిచ్చింది. మోయలేని భారంగా మారిన పత్రికా నిర్వహణలో కొన్ని ప్రముఖ పత్రికలే ఆగిపోయాయి. ఆగిన వాటిలో ఒక పత్రిక తప్ప వాటిలో మళ్లీ గట్టిగా బతికి బట్టకట్టినవి లేవు. నిన్నటి పెద్ద పత్రికలు కొన్ని ఇప్పుడు నామమాత్రంగా నడుస్తున్నాయి. ఈ సవాళ్ల కారణంగా ఒక దశలో నాలుగు పేజీలకే పరిమితమైన ప్రజాశక్తి ప్రజల సహకారంతోనే మళ్లీ పురోగమన మార్గం చేపట్టింది. క్రమేణా విస్తరించి 1994లో హైదరాబాదులో రెండవ ఎడిషన్ ప్రారంభించింది. అప్పట్లో అది నడవదనీ అవాస్తవికమని చాలా మంది జోస్యాలు, జాగ్రత్తలు చెప్పారు. కానీ ఇప్పుడు ప్రజాశక్తి ఎనిమిది ఎడిషన్లతో విస్తృతమైన యంత్రాంగంతో, రంగుల యంత్రాలతో ముందుకుపోవడం ఫలప్రదమైన ప్రయోగం. సమస్యలు లేవని కాదు, వనరుల కొరత లేదనీ కాదు. తీవ్రమైన కరోనా తాకిడితో సహా చాలా సంక్లిష్ట సమస్యలే ఎదురైనాయి. అంకితభావం గల సిబ్బంది రాజకీయ నైశిత్యం, ఉద్యమాల ఆలంబన, శ్రేయోభిలాషుల అండదండలు ఉంటే సంక్లిష్టమైన సవాళ్లను అధిగమించడం సాధ్యమని పత్రిక పురోగమనం నిరూపిస్తుంది.

మార్పులకు అన్వయించుకుంటూ...

సామాజిక మార్పులను, సాంకేతిక ప్రగతిని పరిగణనలోకి తీసుకుని ముందుకు పోవడంలోనే ఈ పురోగమన రహస్యం వుంది. రష్యన్ సోషలిజం ప్లస్ అమెరికన్ మేనేజ్‌మెంటు అని స్టాలిన్ అన్న మాటలు సుప్రసిద్ధం. సంస్కరణలు వాటికవే చెడ్డవి కావు. చెడ్డ సంస్కరణలే ప్రమాదకరమైనవి. సామాజిక మార్పులను సాంకేతిక ప్రగతిని పరిగణనలోకి తీసుకుని ముందుకు పోవడంలోనే ఈ పురోగమన రహస్యం వుంది. ప్రజాశక్తి ఆ సూత్రాన్ని అన్వయించుకోవడం వల్లనే ప్రగతిశీల వాదులకు వేదిక కాగలిగింది. తమ మౌలిక అభిప్రాయాలకు కట్టుబడి ఉంటూనే లోగోతో సహా అనేక మార్పులు చేసుకుంది.

ఈ నలభయ్యేళ్లలో మీడియా ముఖచిత్రం ఎంతగానో మారింది. ఆధిపత్య శక్తులకు అంగీకార సృష్టి నేటి ప్రపంచాధిపత్య వ్యూహంలో ప్రధానాంశం. ఇందులో పెద్ద పాత్ర మీడియాది. అందుకే ప్రజానుకూల శక్తులు ప్రత్యామ్నాయ మీడియా కోసం పెద్ద కృషి చేస్తున్నాయి. అమెరికా వంటి చోట్ల కూడా ప్రత్యామ్నాయ భావజాల కృషి ఉధృతమవుతున్నది. తెలుగు మీడియా ముఖ్యులలో ప్రత్యక్షంగానో పరోక్షంగానో ప్రగతిశీల భావాల ప్రేరణ లేనివారు చాలా తక్కువ. కాని ఇప్పుడు భారతీయ మీడియాలో ఇంగ్లీషులోనూ, తెలుగులోనూ సోషల్ మీడియాలోనూ కార్పొరేట్ శాసనం ప్రబలిపోయింది. ఆంక్షల అంకుశాలు, నిరంకుశ పాలకుల శాసనాలు మీడియాను వేటాడుతుంటే ఆ విలువలు వెలవెలబోతున్నాయి. మరీ ముఖ్యంగా తెలుగునాట ప్రధాన పత్రికలు, ఛానళ్లు రెండు ప్రాంతీయ పాలక పార్టీల మధ్య విభజింపబడి వివాదాలలో మునిగి తేలుతున్నాయి. దేశం నెత్తిన కూర్చున్న



విజయవాడలో ప్రజాశక్తి దినపత్రిను ప్రారంభిస్తున్న ఇ.ఎం.ఎస్ నంబూద్రిపాద్‌తో పుచ్చలపల్లి సుందరయ్య (1981)

మోడీ అప్రజాస్వామిక పోకడలను బహిర్గతం చేయడం వీటి ఎజెండాలోనే వుండదు. అంతర్జాతీయంగా అమెరికా ఆధిపత్యాన్ని ప్రతిఘటించడమూ వుండదు. పెగాసస్, కాశ్మీర్, రైతాంగ ఆందోళన, యూరప్‌లో మితవాద విజృంభణ ఏదైనా సరే వీటికి అవసరం లేని పని. స్థానిక పాలక పార్టీల ప్రయోజనాలకూ, ఢిల్లీ పెద్దల దృక్పథానికి విరుద్ధమైన విశ్లేషణలూ, పరిశీలనలూ వీటిలో అసలు కనిపించవు. ఈ సోషల్ మీడియా యుగంలో ఇందుకు సంబంధించిన విస్తారమైన సమాచారం ప్రజాస్వామిక మేధావులు, పాత్రికేయులు, రచయితలు తవ్వితీస్తున్నా వీరికి అక్కర్లేదు. ఈ రాష్ట్రంలో తాము బలపర్చే పక్షాన్ని తలకెత్తుకోడం, అవతలి పక్షంపై దాడి చేయడం అవసరమైతే అందుకు అవాస్తవాలూ అతిశయోక్తులైనా ప్రధానంగా ప్రచారంలో పెట్టడం నిత్యకృత్యమైంది. ఒకరు అధికారంలో వుంటే మరో వైపు మీడియాపై దాడి చేయడం పరిపాటిగా మారింది. ఇతర వాణిజ్య పోకడలు, సంచలనాలు, సెలబ్రిటీ ముచ్చట్లు సరేసరి. ప్రజాశక్తి వీటికి అతీతంగా ప్రజల ప్రయోజనాలే పరమావధిగా 'ప్రతి అక్షరం ప్రజల పక్షం' అంటూ ప్రస్థానం సాగిస్తున్నది.

ప్రత్యామ్నాయ మార్గంలో...

ఒకప్పుడు మిగిలిన వాటిని మెయిన్‌స్ట్రీమ్ పత్రికలనీ, ప్రజాశక్తి, విశాలాంధ్ర వంటి వాటిని వామపక్ష పత్రికలనీ అనేవారు. అయితే ఇప్పుడు ప్రజాశక్తి వంటివి మెయిన్ స్ట్రీమ్ కాగా చాలా పత్రికలు ఆ యా పాలక పార్టీల స్ట్రీమ్‌లుగా మారాయి. విశ్వసనీయత, స్వతంత్రత, నిష్పాక్షికతలకు కట్టుబడి ప్రజల పక్షంగా యథార్థాన్ని ఆవిష్కరించే బాధ్యత పూర్తిగా మోస్తున్నవి ఇవే. అందుకే ప్రజలు వాటిని ఆదరిస్తారు, గౌరవిస్తారు. అయితే రానురాను ఈ సవాళ్లు తీవ్రమవుతాయే గాని తగ్గవు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మీడియా అనేది పాలకులకు సింహస్వప్నంగా వుంటుంది. ఉదాహరణకు మోడీ అధికారంలోకి రావడానికి ఉపయోగించుకున్న సోషల్ మీడియానే ప్రజాస్వామిక వాదులు ఉపయోగించుకుంటే అపరాధమైపోతున్నది. సుప్రీంకోర్టు ముందు మీడియాకు సంబంధించిన కేసులు ఎన్ని వున్నాయో చెప్పడం కష్టం. ఇలాంటి సమయంలో కాలపరీక్షకు నిలిచిన ప్రజాశక్తి వంటి పత్రికలను పటిష్టం చేసుకోవడం, మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ఎంతైనా అవసరం. ఎంతో జటిలమైన గత సవాళ్లను అధిగమిస్తూ నాలుగు దశాబ్దాలు నడిచిన ప్రజాశక్తి చరిత్రకు తోడు ఇప్పుడు ఎందరో కొత్త శక్తుల చేరిక, చైతన్యవంతమైన ఉద్యమాల కదలిక అందుకు విశ్వాసమిస్తుంది. ఇటీవలి ఎన్నికలలో లౌకిక శక్తుల బలం పెరగడం, కేంద్రంలో మోడీ దూకుడుకు ప్రజలు పగ్గాలు వేయడం ప్రజాశక్తి వంటి పత్రికల కృషికి ఉత్సాహమిచ్చే పరిణామం. అయితే మతతత్వ శక్తుల ప్రమాదాన్ని గానీ, కార్పొరేట్ ఆధిపత్య వ్యూహాలను గానీ ఏ మాత్రం తక్కువ అంచనా వేయడానికి లేదు. మీడియాపై ఇవే ప్రత్యేకంగా పిడికిలి బిగిస్తున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికలలో గూగుల్ ట్రంప్‌ను బలపరుస్తున్నట్టు ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఆరోపించడం చూస్తున్నాం. ఇక అభ్యుదయ ఉద్యమాలు, సామాజిక న్యాయం కోరే శక్తుల సవాళ్లు మరెంత తీవ్రంగా వుంటాయో వేరే చెప్పాలా? అందులోనూ తెలుగు నాట ప్రాంతీయ పార్టీలు కేంద్రంలోని మతతత్వ బిజెపితో ప్రత్యక్ష పరోక్ష స్నేహానికి అర్రులు చాస్తున్న దృష్ట్యా ప్రజాస్వామ్య హక్కులను స్వేచ్ఛను కాపాడుకోవడం మరింత కీలకమవుతుంది. ఇలాంటి తరుణంలో ప్రజాశక్తి మార్గం ప్రజాస్వామ్య ఉద్యమాలకు ప్రజల శ్రేయస్సుకు మరింత ఆలంబనం అవశ్యం అవుతాయి.

సర్వాంగ సుందరంగా ముస్తాబైన పోలీసు పెరేడ్ గ్రౌండ్

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఆయా శాఖలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా నెల్లూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ సుందరంగా ముస్తాబైంది. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఉదయం 9 గంటలకు పాల్గొని జెండాను ఆవిష్కరించి వందన స్వీకారం స్వీకరిస్తారని కలెక్టర్ ఆనంద్ తెలిపారు. అనంతరం మంత్రి సందేశం ప్రజాప్రతినిధుల పరిచయ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఉదయం 9:30 గంటలకు ప్రచార శకటాల ప్రదర్శన, 10 గంటలకు విద్యార్థి విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, 11 గంటలకు వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు, సేవ సంస్థ ప్రతినిధులకు ప్రశంస పత్రాలు ప్రదానం చేస్తారన్నారు. వివిధ శాఖల ఏర్పాటుచేసిన స్టాల్స్ ను పరిశీలిస్తారన్నారు. పతాకావిష్కరణ కార్యక్రమానికి ప్రభుత్వ ఉద్యోగులు హాజరుకావాలని కోరారు. ఉదయం 7:30 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో జరిగే పతాకావిష్కరణ కార్యక్రమానికి కార్యాలయ సిబ్బంది హాజరు కావాలని తెలిపారు.

సోషల్ మీడియా... భిన్న ధోరణలు

మీడియా అంటే సమాచారం కోసం
జనం గొంతు వినిపించడం కోసం
ప్రజాసమస్యలపై కదిలించడం కోసం
కదులుతున్న ప్రజలకు తోడు కావడం కోసం
ప్రభుత్వాలను నిలదీయడం కోసం
మీడియా అంటే ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు తోడు కావడం కోసం

ఇలాంటి అనేక లక్షణాలతో ఉన్నదే మీడియా అనుకుంటే సంప్రదాయ మీడియా సాధానాలకంటే ఈ లక్షణాలను మరింత ప్రస్ఫుటంగా చాటుతున్నదే సోషల్ మీడియా. వేగంగా సమాచారం అందించడంలో సోషల్ మీడియా ముందుంటుంది. అందరికీ అందుబాటులోకి రావడంతో ప్రతీ ఒక్కరూ సమాచారం అందించే పాత్రికేయుడిగా అవకాశం అందుతోంది. మీడియాలో జనం గొంతు వినిపించడం అంటే సోషల్ మీడియా తర్వాతేనని చెప్పవచ్చు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో మెజార్టీ సంస్థలు పెట్టుబడులకు, కట్టుకథలకు పరిమితం అయిపోతుంటే, వాస్తవాలను, జనవాణీని వినిపించడంలో సోషల్ మీడియా పదునైన సాధనంగా మారింది. జనాలను కదిలించడంలో, కదులుతున్న జనాలకు తోడుగా నిలవడంలో మీడియా ముందుండడం ప్రధాన కర్తవ్యం అనుకుంటే దానిని నెరవేర్చడంలో సోషల్ మీడియాది అందెవేసిన చేయి. గడిచిన రెండు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాలకు సోషల్ మీడియా ఆయుధంగా మారింది. జనాలను కదిలించడానికి తోడ్పడింది. ఉద్యమ కదనరంగంలో ఉన్న వారికి చేదోడయ్యింది. ప్రభుత్వాలను నిలదీయడంలో సోషల్ మీడియాదే ప్రధాన పాత్రగా మారింది. మీడియా యాజమాన్యాలు నేడు ప్రభుత్వాలకు వత్తాసు పలుకుతూ పాలకుల గొంతు వినిపించడమే తమ పని అన్నట్టుగా మార్చుకున్న నేపథ్యంలో జనం గొంతు వినిపించడానికి సోషల్ మీడియా వేదికగా



మారింది. ప్రజోపయోగ కార్యక్రమాలకు ఇప్పుడు సోషల్ మీడియా కేంద్రం అవుతోంది. సమాజానికి ఏదో చేయాలనే తలంపు ఉన్న యువతను ఓ వేదిక మీదకు తీసుకురావడంలో, వారిని పలు కార్యక్రమాలకు పురిగొల్పడంలో సోషల్ మీడియాదే పెద్ద పాత్రగా తయారయ్యింది. మొత్తంగా ప్రజాస్వామ్యయుత మీడియాగా సోషల్ మీడియానే ఇప్పుడు మిగిలిన సంప్రదాయ మీడియా కన్నా ముందు నిలుస్తోంది. అదే సమయంలో సోషల్ మీడియా వేదికలు వ్యాపార సాధనాలుగా మారాయి. ప్రజాభిప్రాయం తయారుచేయడంలో మీడియా సంస్థలను మించి సోషల్ మీడియాని వినియోగించుకోవడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. ఫేస్ బుక్, వాట్సాప్, యూ ట్యూబ్, ట్విట్టర్ వంటి ప్రధాన యాప్స్ ని నియంత్రించడం ద్వారా ఆయా సంస్థలు ప్రజాభిప్రాయాన్ని రూపొందించే ప్రయత్నం చేస్తున్నాయి. ఉదా. ఫేస్ బుక్ లో 2వేల మంది మిత్రులుగా ఉన్న ఓ అకౌంట్ నుంచి పోస్ట్ చేస్తే కేవలం ఆ సర్కిల్ లోని కేవలం 100మందికే ఆ పోస్ట్ పరిమితం అవుతోంది. బూస్ట్ చేయడం ద్వారా ఫేస్ బుక్ కి డబ్బులు చెల్లించిన పోస్టులను మాత్రమే ప్రమోట్ చేయడం ద్వారా సాధారణ జనాలను నియంత్రించడం జరుగుతోంది. దానికితోడుగా డేటాను వివిధ సంస్థలకు అమ్ముకుంటూ ఖాతాదారుల వివరాలు సొమ్ము చేసుకుంటున్న తీరు బట్టబయలవుతోంది. ముఖ్యంగా ఫేస్ బుక్ ఖాతా తెరిచినప్పుడు ఇచ్చిన వివరాలతో పాటు, పోస్టుల ద్వారా ఆయా వ్యక్తుల అభిరుచులను గమనించి, వారిని తమకనుకూలంగా మలుచుకోవాలనుకునే సంస్థలు, రాజకీయ పార్టీలకు ఆ వివరాలు అమ్ముకోవడం ద్వారా ఫేస్ బుక్ దొరికిపోయింది. కానీ ఈ విషయంలో ఫేస్ బుక్ తో పాటు గూగుల్ సహా అన్ని సంస్థలు అదే రీతిలో వ్యవహరిస్తున్నాయి. ప్రతీ ఖాతాదారుడి సమాచారాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ, దానిని తమ వ్యాపారాభివ ద్ధికి ఎలా ఉపయోగించాలన్న విషయంలో కార్పోరేట్ సంస్థలకు సోషల్ మీడియా బాగా ఉపయోగపడుతున్నట్టు స్పష్టం అవుతోంది. అంతేగాకుండా పాలకవర్గ రాజకీయ పార్టీలు కూడా దానిని ఉపయోగించుకుని జనాలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని కేంబ్రిడ్జ్ ఎనలటికా వ్యవహారం చాటిచెప్పింది. ఎన్నికల సమయాల్లో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, జేడీయూ వంటి పార్టీలు కేంబ్రిడ్జ్ ఎనలటికా నుంచి డేటా వివరాలు తీసుకున్నట్టు ఆ సంస్థ స్వయంగా అంగీకరించిన విషయం అందరికీ తెలిసిందే. సోషల్ మీడియా ప్రాధాన్యాన్ని సామాన్యుల కన్నా కార్పోరేట్ వర్గాలే ముందు గుర్తించాయి. అందుకు తగ్గట్టుగానే కార్పోరేట్ సంస్థలు నెట్ వర్క్ ఏర్పాటు చేసుకున్నాయి. సోషల్ మీడియా నిర్వహణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాయి. అంతకుమించి మతోన్మాద సంస్థలు, తీవ్రవాద గ్రూపులు కూడా సోషల్ మీడియా నెట్‌వర్క్‌ని వినియోగిం చుకోవడంలో ఆరితేరినట్టు కనిపిస్తోంది. ట్విట్టర్ ద్వారా ఐసిస్ రిక్రూట్‌మెంట్లు చేస్తుంటే, మనదేశంలో ఆర్ఎస్ఎస్ సంస్థలు సోషల్ మీడియాని కేంద్రంగా చేసుకుని విద్వేషాలు పెంచడానికి తపనపడుతున్నాయి. అనేక అపోహలు సృష్టించి సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు యత్నిస్తున్నాయి. ఫేక్ వీడియోలు, ఫేక్ ఫోటోల సహకారంతో మతకల్లోల మంటలు రాజేసేందుకు శతవిధాలా సాగుతున్నాయి. ఆ క్రమంలోనే అనేకమార్లు బండారం బయటపడినప్పటికీ అబద్ధాలను మరింత అందంగా చెప్పేయత్నంలో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ మతకల్లోలాలు మరింత పెంచేందుకు హిందూ స్త్రీలను చెరస్తున్న మరో మతస్తులంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్ అయ్యింది. ఉద్రిక్తలు పెంచింది. పలువురు సామాన్యుల జీవితాలు సమిధలయ్యేందుకు దోహదం చేసింది. కానీ తీరా చూస్తే ఆ పిక్ భోజ్ పురి సినిమాలో

ఓ రేప్ సీన్ లో విలన్ సాగించిన వ్యవహారంగా తేలింది. మరింత విచారకరమైన అంశం ఏమంటే అలాంటి సినిమా సీన్ ఫోటోని వాస్తవంగా జరిగి ందని చెప్పి, మతకలహాలు పెంచేందుకు కారణమయిన వ్యక్తిని ట్విట్టర్ లో ఏకంగా ప్రధానమంత్రి మోడీ ఫాలో అవుతుండడం. ఫేక్ ఫోటోలు, సమాజాన్ని చీల్చే యత్నాలు సాగించే ఓ టీమ్ ని ఆర్ఎస్ఎస్ నిర్వహిస్తున్న విషయం, అలాంటి వాళ్లందరికీ మోడీ అండగా ఉన్నారన్న వాస్తవం ఓ అంతర్జాల పోకిరి అనే పరిశోధనాత్మక గ్రంథంలో స్వాతి చతుర్వేది అనే జర్నలిస్ట్ ఆధారాలతో నిరూపించారు. ఇంకా వెలుగులోకి రాని అనేక అవాస్తవాలు మతోన్మాదుల క్యాంప్ నుంచి సోషల్ మీడియా క్యాంప్ నిండా వెదజల్లుతూ ఉంటారు. ఇ ల ా ం ట ి పరిస్థితుల్లో అటు కార్పోరేట్లు, ఇటు తిరోగామి మతోన్మాద మూకలు ఇరువైపులా సోషల్ మీడియాని దుర్విని యోగం చేసేందుకు తీవ్రంగా ప్రయత్ని స్తున్నాయి. అలాంటి వాటిని తిప్పికొట్టాల్సిన అవసరం ప్రజాస్వామ్యవాదులందరి మీద ఉంది. సోషల్ మీడియా కారణంగా పలు వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉదా. బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా తనయుడి జే షా ఆస్తులు ఏకంగా 16వేల రెట్లు పెరిగిన విషయాన్ని సోషల్ మీడియా ద్వారానే వెలుగులోకి తెచ్చారు. సంప్రదాయ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఆధారాలతో సహా బయలపెట్టిన అలాంటి అవినీతి బండారాన్ని కప్పిపుచ్చేందుకు కూడా కొందరు ప్రయత్నించడం వాస్తవ పరిస్థితిని చాటుతోంది. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాని నియంత్రించాలని, సోషల్ మీడియా కేంద్రంగా ప్రజా సమస్యల కోసం, వాటి పరిష్కారాల కోసం ప్రయత్నిస్తున్న వారిపై నిర్బంధం పెట్టాలని కూడా పాలకులు ప్రయత్నిస్తున్నారు. అనేక నియంత్రణ లతో నిజాలు కప్పిపుచ్చాలని చూస్తున్నారు. మరోవైపు రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు బురదజల్లుకోవడానికి, వ్యంగ్యం పేరుతో విష ప్రచారాలకు సోషల్ మీడియాని వినియోగించుకోవడం పెరుగుతోంది. అలాంటి వాటిని అదుపు చేయాలంటే జనం ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలు, ప్రజలకు అవసరమైన అంశాలు ప్రస్తావించే వారి సంఖ్య పెరగాలి. అప్పుడే సోషల్ మీడియా నిజమైన ప్రజాస్వా మ్య సాధనంగా, ప్రజల చేతుల్లో ఆయుధంగా మారడానికి ఆస్కారం లభిస్తుంది.

సమిష్టి కృషితో కార్పొరేషన్ అభివృద్ధి

- కమిషనర్ సూర్య తేజ, ఐఎఎస్.,



ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజలు, ప్రభుత్వ ప్రతినిధులు,కార్పొరేషన్ సిబ్బంది సంయుక్త సహకారంతో కార్పొరేషన్‌ను అభివృద్ధి చేసేందుకు తన శక్తి మేరకు కృషి చేస్తానని కమిషనర్ సూర్యతేజ పేర్కొన్నారు. నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్తి పన్నుల వసూళ్లకు రెవెన్యూశాఖకు నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు లక్ష్యాలను నిర్దేశించి పర్యవేక్షించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి ఇప్పటివరకు 26 శాతం పన్నుల వసూళ్లు మాత్రమే జరిగాయని గుర్తుచేశారు. రెవెన్యూ అధికారులంతా పన్నుల వసూళ్ల వేగవంతం చేయాలని, పన్నులు చెల్లించని కమర్షియల్ భవనాలను గుర్తించేందుకు ప్రతినిత్యం పరిశీలనలు చేయాలని సిబ్బందికి సూచనలు చేశామన్నారు. నగర వ్యాప్తంగా ప్రతీ భవనాన్ని పన్ను పరిధిలోకి తీసుకురావాలని, పన్ను వసూళ్లలో సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు లక్ష్యాలను నిర్దేశించాలని అధికారులకు సూచనలు చేశాం.

విధిగా రక్షణ ఉపకరణాలు ధరించాలి

క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు తప్పనిసరిగా రక్షణ ఉపకరణాలు ధరించేలా అధికారులు పర్యవేక్షించాలా చర్యలు తీసుకున్నాం. నగర పాలక సంస్థ ఇంజినీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, సచివాలయ కార్యదర్శులతో ఇప్పటికే పలు మార్లు ఈ అంశంపై సమీక్షా సమావేశాన్ని వారంలో ఒక రోజు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాం. కార్పొరేషన్ పరిధిలో ప్రతీ డివిజనులో ఉదయం 5 గంటల 30 నిమిషాలకు కార్మికుల మస్టర్ ముగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశాం. పారిశుద్ధ కార్మికులకు కేటాయించిన యూనిఫామ్, గ్లౌజ్, అప్రాన్ ,చెప్పులు, అవసరమైన పనిముట్లను పని ప్రదేశాల్లో తప్పనిసరిగా వినియోగించాలా జాగ్రత్తలు తీసుకున్నాం. కార్పొరేషన్ పరిధిలోని పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ఖాళీ స్థలాలు, ప్లాట్ల యజమానులను సంప్రదించి, వారి ప్రాంగణాలను స్వచ్ఛందంగా పరిశుభ్ర పరుచుకునేలా చర్యలు తీసుకున్నాం. ఇప్పటికే ఒక్కో ప్రాంతంలోని ఖాళీ స్థలాలను గుర్తించి గ్యాంగ్ వర్క్ ద్వారా జెసిబిల సహాయంతో పారిశుధ్య నిర్వహణ చేస్తున్నాం. (నగరపాలక సంస్థ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ విభాగానికి అవసరమైన సమాచారాన్ని అందించి తోడ్పడాలని సిబ్బందిని కోరామన్నారు. నగరపాలక సంస్థ చెత్త తరలింపు వాహనాలకు సమయానుకూలంగా మరమ్మత్తులు చేయించడం, శుభ్రంగా ఉంచుకోవడం వంటి చర్యలను క్రమం తప్పకుండా చేపట్టాలని, వెహికల్ షెడ్ ను పరిశుభ్రంగా ఉంచుకునేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచనలు చేశామన్నారు.

నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయవిక్రయాలపై కఠిన చర్యలు

పర్యావరణ పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన నిషేధిత కాలుష్య కారక ప్రమాణాలను నగర పాలక సంస్థ పరిధిలో కఠినంగా అమలు చేయాలని ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ చైతన్యకి సూచనలు చేశాం. అందులో భాగంగా నగర వ్యాప్తంగా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయవిక్రయాలపై చట్టపరమైన చర్యలు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య తీసుకుంటున్నారన్నారు. డాక్టర్ ఆధ్వర్యంలో నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై స్థానిక స్టోన్ హౌస్ పేట, పప్పుల వీధి, రేబాల వారి వీధి ప్రాంతాల్లోని పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి ట్రేడ్ లైసెన్సులను పరిశీలించారన్నారు.కార్పొరేషన్ అద్దె షాపుల బకాయిల వసూళ్ల వేగవంతం

నగర పాలక సంస్థ కు చెందిన వాణిజ్య అద్దెషాపుల పన్నుల బకాయిల వసూళ్లను వేగవంతం చేశాం. కె.ఏ.సి కాంప్లెక్స్, పప్పుల వీధి కాంప్లెక్స్, జె.వి.ఆర్ కాంప్లెక్స్, ఎన్.సి.బి. కాంప్లెక్స్, సుబేదార్ పేట కాంప్లెక్స్, ఏ.సి సుబ్బారెడ్డి మొదలగు కాంప్లెక్స్ లలోని మున్సిపల్ అద్దె షాపుల పన్నుల బాకాయిలను రెవెన్యూ అధికారులు వసూళ్లు చేశారు.

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా జిల్లాలో వివిధ ప్రభుత్వ పథకాల సమర్ధవంతంగా అమలు జరుగుతున్నాయి.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకము

ఈ పథకం కింద 2024-25 ఆర్థిక సంవత్సరంలో 3 లక్షల 13 వేల 784 మంది పెన్షన్ దారులకు నెలకు 132 కోట్ల 05 లక్షల రూపాయల పెన్షన్ నగదును ప్రతి నెల 1వ తేదీనే ప్రభుత్వ సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దనే అందజేయుట జరుగుతున్నది.

ఉన్నతి పథకం ద్వారా

జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూల్ తెగలకు చెందిన స్వయం సహాయక సంఘాలలోని 10 కోట్ల 50 లక్షల రూపాయలు వడ్డీలేని ఋణాలుగా అందించుటకు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవడమైనది.

బ్యాంకు లింకేజీ పథకం

ఈ పథకంలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరమునకు గాను 25 వేల 732 సంఘాలకు రూ.1 వేయి 277 కోట్ల 13 లక్షల రూపాయలు లక్ష్యం కాగ ఇప్పటి వరకు 3 వేల 104 సంఘాలకు 265 కోట్ల 29 లక్షల రూపాయలు ఋణ సదుపాయం కల్పించడం జరిగింది.

లఖ్ పతి దీదీ పథకం ద్వారా

2024-25 ఆర్థిక సంవత్సరానికి 1 లక్ష 14 వేల 139 మంది స్వయం సహాయక సంఘాలలోని సభ్యులకు అవసరమైన ఆర్థిక చేయూతను అందించి వారిని సుస్థిరమైన జీవనోపాధులను కల్పించి వారికి లఖ్‌పతి ధీధీ గా తయారు చేయడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది.

స్త్రీ నిధి ద్వారా

జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరమునకు గాను 34 వేల సభ్యులకు రూ.170 కోట్ల రూపాయలు లక్ష్యం కాగ ఇప్పటి వరకు 4 వేల 045 మంది సభ్యులకు 28 కోట్ల 26 లక్షలు రూపాయలు ఋణ సహాయం చేయడమైనది.



శ్రీ ఓ.ఆనంద్ ఐ.ఎ.ఎస్.,
జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ & ఛైర్మెన్, డి.ఆర్.డి.ఎ.,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా



శ్రీ కె.వి. సాంబశివ రెడ్డి, బి.ఎస్‌సి., బి.ఇడి.,
ప్రాజెక్ట్ డైరెక్టర్, డి.ఆర్.డి.ఎ.,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

నారాయణ

స్పెషాలిటీ హాస్పిటల్

అత్యంత అధునాతన వైద్య ఉపకరణాల ద్వారా నైపుణ్యం గల వైద్య నిపుణుల ఆధ్వర్యంలో విలువలతో కూడిన వైద్యం, సమర్ధవంతంగా అందిస్తుంది నారాయణ హాస్పిటల్

నెల్లూరు పరిసర జిల్లాల్లో 27 స్పెషాలిటీలకు ఆరోగ్యశ్రీ / EHS సదుపాయం కలిగిన ఏకైక హాస్పిటల్

NAAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన వైద్య విభాగాలు



స్పెషాలిటీ విభాగాలు

- జనరల్ మెడిసిన్
- జనరల్ సర్జరీ
- కీళ్ళు, ఎముకల చికిత్స (ఆర్థోపెడిక్స్)
- యాక్సిడెంట్ - ఎమర్జెన్సీ చికిత్సలు
- కాన్పులు మరియు గర్భకోశ వ్యాధులు
- చిన్నపిల్లల వ్యాధులు
- కంటి వ్యాధులు
- శ్వాసకోశ వ్యాధులు
- చెవి, ముక్కు, గొంతు వ్యాధులు
- చర్మ వ్యాధులు
- మానసిక వ్యాధులు
- దంత వ్యాధులు
- రేడియాలజి
- ఫిజియోథెరపి
- అనస్థీషియా

సూపర్ స్పెషాలిటీ విభాగాలు

- గుండె సంబంధిత వ్యాధులు
- గుండె శస్త్రచికిత్సలు
- మెదడు నరాల చికిత్సలు
- మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు
- కిడ్నీ వ్యాధులు
- మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్సలు
- ఎండోక్రైనాలజి
- ఉదరకోశ వ్యాధులు
- ఉదరకోశ శస్త్రచికిత్సలు
- ప్లాస్టిక్ - కాస్మోటిక్ సర్జరీ
- నియోనెటాలజి
- పీడియాట్రిక్ సర్జరీ



నారాయణ మాతృసేవా పథకం

కాన్పు అనంతరం తల్లి బిడ్డల పోషణార్థం రూ.3,000/- నగదు మరియు నారాయణ బేబి హెల్త్ కిట్ ఇవ్వబడును.

హాస్పిటల్‌కు వచ్చు గర్భిణీలు తమ ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, రేషన్ కార్డులను వెంట తీసుకురాగలరు.



5, 9 మాసాల గర్భిణీ స్త్రీలు నెలవారి చెకప్‌లకు వచ్చిన సందర్భాలలో ఉచితంగా డ్రైఫ్రూట్స్ బాక్స్ అందించబడును.



కాన్పుకోసం అంబులెన్స్ ఉచిత పికప్ సదుపాయం కలదు (నెల్లూరు నగర పరిధిలో)

24 ఆపరేషన్ థియేటర్లు | 200 ఇంటెన్సివ్ కేర్ పడకలు | 27 ప్రత్యేక విభాగాలు | 1668 హాస్పిటల్ పడకలు

24/7 EMERGENCY SERVICES

Narayana Medical & Dental College
Accredited by NAAC with Highest
Grande A, NABL & NABB Accredited

బిడ్డకు సంబంధించిన అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలు, చిన్న పిల్లల నిపుణులచే వైద్య సలహాలు 12 సం॥ల పాటు ఉచితం

- NABL ఆమోదం పొందిన ల్యాబొరేటరీలు
- NABB ఆమోదం పొందిన బ్లడ్ బ్యాంక్
- సౌకర్యవంతమైన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

వివరముల కొరకు సంప్రదించగలరు
7331170054, 63, 64

చింతారెడ్డిపాలెం, నెల్లూరు. www.narayanamedicalcollege.com

ప్రజాశక్తి
44వ వార్షికోత్సవ
ఉదయగిరి నియోజకవర్గ ప్రత్యేక అనుబంధం - 8 పేజీలు
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం 15 ఆగస్టు 2024
Advt Feature

ప్రజల గొంతుక ప్రజాశక్తి..

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : పేద ప్రజల గుండె చప్పుడు.. దోపిడీ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి అక్షరం.. ప్రజల పక్షం.. అన్న నినాదంతో నడుస్తున్న ప్రజాశక్తి దినపత్రిక లోని ప్రతి అక్షరం ప్రజల పక్షంగానే ఉంటుంది. ప్రస్తుతం మన చేతిలో ఉన్న ప్రజాశక్తి దినపత్రిక 43 ఏళ్ల కిందట పురుడు పోసుకుంది. ప్రజాశక్తి పత్రిక జాతీయో ద్యమ కాలం నుంచే వెలవడుతోంది. 1942లో కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రికగా మద్రాసులో తొలిసారి ఆవిర్భవించింది. 1945 నుంచి విజయవాడ కేంద్రంగా ప్రజాశక్తి మొదలైంది. జాతీయ ఉద్యమ నాయ ఒకులకు ప్రజాశక్తి పత్రిక కరదీపికగా మారడంతో బ్రిటీష్ హయాంలో నిషేధానికి గురైంది. ఈ పత్రిక స్వాతంత్ర్యం వచ్చాక 1948 లోనూ నిషేధానికి గురైంది. తెలంగాణా విముక్తి కోసం ప్రజాశక్తి నిర్వహించిన పాత్రపై అప్పటి పాలకులు తట్టుకోలేక నిషేధానికి గురిచేశారు. 1969లో



వారపత్రికగా తిరిగి ప్రజాశక్తి పున: ప్రారంభమైంది. ఆ తర్వాత 1981 ఆగస్టు 1 నుంచి దినపత్రికగా రూపుదిద్దుకొని దాదాపు నాలుగు దశాబ్ధాల పాటు శ్రామిక వర్గం, శ్రామిక వర్గానికి పీడిత, తాడితులకు అభివృద్ధి కాములకు, అభ్యుదయ వాదులకు కరదీపికగా ప్రజాశక్తి కొనసాగుతోంది. భూ పోరాటాలైనా, వ్యవసాయ కార్మికుల కూలి పోరాటాలైనా, అన్నదాతల ఆకలి పోరాటలకైనా, ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల కోసం అయినా ప్రజాశక్తి నేనున్నానంటూ వారికి అండగా నిలుస్తోంది. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రజలు, కష్టజీవులు పడే ఇబ్బందులను ఇతర పత్రికల్లో పక్కదోవపట్టించే ప్రయత్నం చేసినా, వాస్తవాలను ప్రతిబింబించేలా ప్రజాశక్తి ముందు వరుసలో నిలుస్తోంది. ఆయా వర్గాల ప్రజల మన్ననలతో ప్రజాశక్తి దినపత్రిక దినదినాభివృద్ధి చెందుతూ 1981లో మొదలైన ఈ పత్రిక రాష్ట్రంగా 8 ఎడిషన్లలో మిగతా పత్రికలకు ధీటుగా పోటీలో నిలబడింది. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు, యువజ నులు, మహిళలు ఇలా అన్ని వర్గాలకు ప్రత్యామ్నాయ మీడియాగా ప్రజాశక్తి నిలుస్తోంది. గతంలో కేవలం పట్ణ ప్రాంతాలు, జిల్లా ప్రాంతాలకే పరిమితమైన పత్రిక మారుమూల గ్రామాలకు కూడా వెళ్తోంది. విభజిత జిల్లాలోని 38 మండలాలకు ప్రజాశక్తి వెళ్తోంది. వ్యాపార ధోరణికి భిన్నంగా ప్రజల్లో ప్రజాస్వామిక చైతన్యాన్ని రగిల్చే పాత్ర పోషిస్తోంది. వార్తలతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ప్రజాశక్తి ప్రత్యేక పాత్ర పోషిస్తోంది.

వైభవోపేతంగా వెంగమాంబ బ్రహ్మోత్సవాలు

జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న నర్రవాడ వెంగమాంబ పేరంటాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు


భక్తుల కొంగుబంగారంగా మెట్టప్రాంత ప్రజల ఆరాధ్య దైవంగా పతిభక్తికి ప్రతిరూపంగా కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా అంటరానితనం నిర్మూలన కర్తగా వలసవాసుల వరాల తల్లిగా విరాజుల్లుతున్న నర్రవాడ శ్రీ వెంగమాంబ పేరంటాలు. బ్రహ్మోత్సవాలు ప్రతేడాది జ్యేష్ట మాసంలో వచ్చే పౌర్ణమి తరువాత మొదటి ఆదివారం నుంచి ప్రారంభమై గురువారం వరకు ఐదు రోజులపాటు ఘనంగా జరుగుతాయి. ఈ ఉత్సవాలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు కర్ణాటక, చెన్నయ్, పూణే, మైసూరు, తెలంగాణ ప్రాంతాల నుంచి కూడా లక్షలాదిమంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో దేవాదాయ శాఖ అధికారులు మరియు పాలకమండలి అందుకు తగిన ఏర్పాట్లను ప్రతి ఏటా ఏర్పాటు చేస్తున్నారు.

వెంగమాంబ తల్లి జీవిత చరిత్ర :

దుత్తలూరు మండలం, నరవాడ పంచాయతీ మజిర గ్రామమైన వడ్డిపాలెం వాస్తవ్యులైన పచ్చవ వెంగమ నాయుడు సాయమ్మ దంపతులకు రేణుకాదేవి అనుగ్రహంతో శ్రీ వెంగమాంబ జన్మించింది. వెంగమాంబకు చిన్నతనం నుంచే ఆధ్యాత్మిక చింతన ఉండేది. వెంగమాంబ నర్రవాడకు చెందిన వేమూరి గురవయ్య నాయుడుతో తల్లిదండ్రులు వివాహం జరిపించారు. వివాహ అనంతరం భర్తకు అనుకూలంగా ఉంటూ ఆదర్శ దంపతులుగా ఉండేవారు. కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడేవారు. అభాగ్యులను ఆదుకుంటూ ఆదర్శ గృహిణిగా నిలిచారు. అగ్రవర్ణాలు దళితులను మంచినీటి బావుల వద్దకు రానివ్వని సమయంలో ఈమె నీటిని తోడి దళితులకు అందించేవారు. వారి కోసం బావిని కూడా తెలిపారు. ఇప్పటికీ ఆ బావిని వేమూరు వారి బావిగా పిలుస్తున్నారు. ఒకరోజు ఆమె భర్త గురవయ్య నాయుడు పశువులను మేపుకునేందుకు గ్రామ సమీపంలోనికి అడవిలోకి వెళ్లారు. దానినే దొడ్డ కొండ అంటారు. అదే సమయంలో వెంగమాంబ స్నేహితులతో కలిసి పశువుల గడ్డి కోసం అడవికి వెళ్లారు. ఇంతలో ఆకస్మాత్తుగా దొంగలు అటకాయించారు. దాంతో పెద్ద గా కేకలు వేశారు. అడవిలో ఉన్న గురవయ్య అక్కడికి చేరుకొని దొంగలతో తలపడ్డారు. దొంగల అందరినీ హతమార్చగా ఒక దొంగ బాటు ఈటెతో గురవయ్య నాయుడు గుండెకు విసిరాడు. దీంతో గురవయ్య నాయుడు తీవ్రంగా రక్తస్రావమై స్పృహ కోల్పోయాడు. మూడు రోజులపాటు భార్య వెంగమాంబ గ్రామస్తులు ఎన్ని సపర్యాలు చేసిన స్పృహలోకి రాలేదు. దాంతో వెంగమాంబ తన భర్త మరణించక ముందే ముత్తైదువుగానే అగ్నిగుండ ప్రవేశం చేయాలని నిర్ణయించుకొని తల్లిదండ్రులకు గ్రామస్తులను ఒప్పించి నర్రవాడ గ్రామంలో మధ్య భాగాన అందరూ చూస్తుండగానే అగ్నిగుండ ప్రవేశం చేసింది. ఆమె అగ్నిగుండ ప్రవేశం చేసిన తెల్లవారి అక్కడ వెంగమాంబ మంగళ సూత్రాలు, పైట కొంగు కాలకుండా ఉండాని గ్రామస్తులకు కనిపించాయి. అనంతరం వెంగమాంబ స్నేహితురాలు అయినా తుమ్మల పెద వెంగమ్మ బావగారు అయినా ముసలయ్య నాయుడికి కలలో కనిపించి తనకు దేవాలయాన్ని నిర్మించాలని కోరారు. అనంతరం వెంగమాంబ దేవాలయాన్ని నిర్మించారు. అప్పటినుంచి ప్రతిఏటా అమ్మవారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.



శ్రీ వెంగమాంబ పేరంటాలు దేవస్థానం




తక్కెళ్ల బావి

అమ్మవారి పెట్టుబడితో వ్యాపారం చేస్తే అధిక ఆదాయాలు :

శ్రీ వెంగమాంబ పేరంటాల దేవస్థానం తరఫున అమ్మవారికి నగదును భక్తులు అందజేస్తారు. భక్తులు రూ.100 చెల్లిస్తే అమ్మవారి నగదును చిల్లర రూపంలో రూ.80 అందిస్తారు. ఈ నగదును వ్యాపారంలో పెట్టుబడి పెట్టి అధిక ఆదాయాలు వస్తాయనేది భక్తులకు నమ్మకం. ఈ విధంగా అధిక ఆదాయాలు పొందిన భక్తులు అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి తమవంతు సహాయ సహకరాలు అందజేస్తున్నారు. అమ్మవారి పేరుతో పలు జిల్లాల్లో రాష్ట్రాల్లో వ్యాపార సంస్థలు హోటల్‌లో నడుస్తు న్నాయి. వారందరూ ఆర్థికంగా స్థిరపడి బ్రహ్మోత్సవాల సమయంలో అమ్మ వారి దర్శనానికి ఇక్కడికి చేరుకొని మొక్కలు తీర్చుకుంటున్నారు.


దొడ్డా కొండ

దేవస్థానానికి చేరుకునేది ఇలా .. : దుత్తలూరు మండలం, నర్రవాడలో దేవస్థానం ఉంది. ఇక్కడికి చేరుకోవాలని అంటే నెల్లూరు జిల్లా దుత్త లూరు మీదుగా పామూరు వెళ్లే మార్గంలో నర్రవాడలో దిగాలి. ఒంగోలు నుంచి కందుకూరు, పామూరు మీదుగా దుత్తలూరు వెళ్లే మార్గాన, మార్కాపురం పొదిలి నుండి కనిగిరి, పామూరు మీదుగా దుత్తలూరు వెళ్లే మార్గాన, కడప నుంచి బద్వేలు ఉదయగిరి దుత్తలూరు మీదగా పామూరు వెళ్లే మార్గాన పోరమామిళ్ల నుంచి సీతారామపురం, ఉదయగిరి, దుత్తలూరు మీదుగా పామూరుకు వెళ్లే మార్గాన నరవాడ చేరుకోవాలి. అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆర్‌టిసి అధికారులు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని వాకాడు, గూడూరు, నెల్లూరు, ఆత్మకూరు, ఉదయగిరి, కావలి, రాపూరు, కందుకూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి ప్రాంతాలనుకుంటే కాకుండా పక్కనే ఉన్న ప్రకాశం జిల్లాలోని కనిగిరి, పొదిలి నుండి కడప జిల్లాలోని బద్వేల్ నుండి బ్రహ్మోత్సవాలకు వచ్చేందుకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుంది. పుట్టినరోజులలో మిగిలిన రోజులలో నెల్లూరు నుంచి వింజమూరు, పామూరు వచ్చే బస్సులలో నర్రవాడలో భక్తులు దిగవచ్చును.

బ్రహ్మోత్సవ కార్యక్రమాలు :

ఐదు రోజులు పాటు జరిగే అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఆదివారం రోజున నిలుపు కార్యక్రమంతో ప్రారంభమవుతుంది. అదేరోజున సంతానం లేని మహిళలు అమ్మవారి ముందు వరపడతారు. సోమవారం వెంగమాంబ గురవయ్య నాయుడుల రథోత్సవం మంగళ, బుధవారాల్లో ఉదయం శ్రీ వెంగమాంబ గురవయ్య నాయుడుల కళ్యాణం, పసుపు కుంకుమ ఉత్సవం అత్యంత శోభాయమానంగా జరుగుతుంది. అదేరోజు రాత్రికి ప్రధాన ఉత్సవం, వివిధ రూపాలలో టపాసుల కాల్పులు, వివిధ సాంస్కతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఉత్సవాల్లో చివరి రోజు గురువారం రోజున పొంగళ్లు ఎడ్లబండ లాగు ప్రదర్శనలు తదితర కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాల ముగింపు జరుగుతుంది. బ్రహ్మోత్సవాలు జరిగే అన్ని రోజులు అన్నదాన కార్యక్రమాలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు డాక్టర్ తుమ్మల వెంకట సురేష్ బాబు, పచ్చవ వెంగయ్య, పచ్చవ కరుణాకర్ బాబు, పచ్చవ వెంకటేశ్వర్లు, వేమూరు ముసలయ్య, ఆలయ కార్య నిర్వహణ అధికారి వెట్టిగుంట ఉష శ్రీ తెలిపారు.


పసుపు దంచు ఉత్సవం

అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి : ఉషశ్రీ : శ్రీ వెంగమాంబ తల్లి దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఏడాది పాటు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు పటిష్టమైన బందోబస్తు, ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఉషశ్రీ పాలక మండలి, ఆలయ సిబ్బంది తెలియజేశారు. అదేవిధంగా భక్తులు ఆలయ అభివృద్ధికి సహకరించి అమ్మవారిని దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకోవాలని ఆమె సూచించారు. అదేవిధంగా ఏడాదిపాటు బ్రహ్మోత్సవాలు కాకుండా మిగిలిన సందర్భంలో శ్రావణ మాసం, దసరా కార్తీక మాసంలో ఆలయం అమ్మవారిని వివిధ రూపాలలో ప్రత్యేకమైన అలంకరణతో పాటు వివిధ రకాల పూజా కార్యక్రమాలకు నిర్వహిస్తున్నామని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగుజాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలియజేశారు.

ఉదయగిరి అభివృద్ధి జిల్లాతోనే సాధ్యం



ఎన్నికల ప్రచారంలో లోకేష్‌కు వినతినిస్తున్న ఉద్యమకారులు

- ఉమ్మడి ప్రభుత్వంపై ఉద్యమ నేతల ఆశలు
- వలసలు నివారణపై బలమైన గళం



హోం మినిస్టర్ అనితకు వినతినిస్తున్న ఉద్యమకారులు

ప్రజాశక్తి-ఉదయగిరి

రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన జరిగి కొత్తగా 26 జిల్లాలు ఏర్పాటు జరిగిన నెల్లూరు, ప్రకాశం, కడప జిల్లాల సరిహద్దులోని 21 మండలాలను కలిపి ఉదయగిరి జిల్లాగా ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతంలో డిమాండ్ బలంగా వినిపిస్తుంది. తద్వారా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సాధించగలరని, వివిధ రూపాల్లో ఉద్యమాలు గల్లీ నుండి ఢిల్లీకి చేరాయి. జిల్లాకు ఉమ్మడి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు యువ నాయకులు నారా లోకేష్ వచ్చిన వివిధ సందర్భాల్లో మంత్రులకు వినతి పత్రాలు కూడా ఇవ్వడం జరిగాయి. అయినా గత ప్రభుత్వంలో ఈ నినాదాన్ని గాలికి వదిలి మెట్ట ప్రాంత అభివృద్ధి నిరుద్యోగ నిర్మూలన వలసలు నివారణ పట్టించుకోలేదని వాపోయారు. ప్రస్తుత పాలకులు ఆ వైపుగా అడుగులు వేయకుండా వారి ఆలోచన తిప్పుకొట్టేందుకు జిల్లాల విభజన జరిగేలా శాసనసభ్యులు కాకర్ల సురేష్ సానుకూలంగా స్పందిస్తూ అడుగులు వేస్తున్నారని మెట్టప్రాంతంపై పట్టు ఉన్న నాయకుడిగా ఈ ప్రాంతప్రజల చిరకాల కోరికను తీర్చే నాయకుడిగా చరిత్రను సృష్టిస్తారని ఉద్యమ నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి దూరం మాత్రం తగ్గలేదని నిరంతరం నెల్లూరు కేంద్రానికి పనుల నిమిత్తం రావాల్సి వస్తుందని రాష్ట్రంలోని పార్లమెంట్ స్థానాలతో పాటు వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి 27నుంచి 30 జిల్లాలుగా రాష్ట్రాన్ని పునర్విభజన చేయాలని రాష్ట్రంలోని అన్నింటా వెనుకబడిన ఉదయగిరిని జిల్లాగా ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికగా ఉన్నది. పార్లమెంట్ స్థానాల వారీగా జిల్లాలు విస్తరించడం పరిపాలన సౌలభ్యం ప్రజలకు జిల్లా అందుబాటు వెనుకబాటుతనం ప్రాతిపదికలుగా చూసి జిల్లాల విభజన చేయాలని జనవిజ్ఞాన వేదిక, ఉదయగిరి జిల్లా పోరాట కమిటీ డిమాండ్ చేస్తుంది. ఉదయగిరి ప్రాంతం కడప, ప్రకాశం, నెల్లూరు జిల్లా కేంద్రాలకు 100 నుంచి 150 కిలోమీటర్ల దూరం ఉందని తద్వారా జిల్లా కేంద్రానికి చేరాలంటే ప్రజలు అనేక వ్యయ ప్రయాసలకోర్చి దశాబ్ధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉద్యమకారులు వాదిస్తున్నారు. ప్రకాశం, కడప, నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి, ఆత్మకూరు, బద్వేలు, కనిగిరితో పాటు గిద్దలూరు శాసనసభ నియోజకవర్గాల్లోని 21 మండలాలను కలిపి ఉదయగిరి కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. 10 లక్షల జనాభాకు ప్రయోజనం చేకూరుతుందని తద్వారా పశ్చిమ ప్రాంతంలో వెనుకబడిన ప్రాంతం బాగా అభివృద్ధి చెందాలంటే ఉదయగిరిని జిల్లాగా ఏర్పాటు చేస్తే విద్య, వైద్యం అందుబాటులో ఉంటుందని, ఈ ప్రాంత వాసులు బెంగుళూరు, పూనే, చెన్నయ్, హైదరాబాద్‌లకు వలసలు నివారించవచ్చని ముఖ్యంగా ఈ ప్రాంత వృద్ధులు వంటరి చిన్నారులు మనోవేదనను అరికట్టి వారి ముఖంలో ఆనందాన్ని చూడొచ్చన్నారు.



చంద్రబాబునాయుడుకు వినతినిస్తూ..



ప్రచారంలో నారా భువనేశ్వరికి వినతినిస్తూ...

జిల్లాపై ప్రతిఒక్కరూ పాల్గొనాలని ఉద్యమకారుల పిలుపు

మెట్టప్రాంతంపై అవగాహన, విజన్, దూరదృష్టి, నిర్దిష్ట ప్రణాళిక, ప్రశ్నించే నైజం, పోరాట పటిమ లేకుండా ప్రజాసేవ పేరుతో డబ్బు, దౌర్జన్యాల అర్హతలుగా భావించి రాజకీయాలలోకి రావడం, వారిని పూల మాలలతో ఆహ్వానించడం చాలా ప్రమాదకరం. ఈ చేష్టల వల్ల ప్రాతినిథ్యం వహించే ప్రాంతం అధోగతి పాలవుతుంది. సమాజం బేహార్లమయమవుతుంది. రాజకీయ అద్దె కూలీలు తయారవుతారు.

ప్రశ్నించే వారే వీరి పాలిట అసలైన హీరోలవుతారు. మండలానికి నలుగురు తయారైతే చాలు. తాము సరైన పంథాలో వృత్తి, వ్యాపారాలను కొనసాగిస్తూ ప్రాంతంపై కనీస బాధ్యత వహించగలిగితే చాలు. వందేళ్ల వెనుకబాటుతనాన్ని పదేండ్లలో అధిగమించవచ్చు. నేతల బాధ్యత రాహిత్యం నుంచే అన్నీ విప్లవాలు మొదలయ్యాయి. ప్రజాసేవను విస్మరించిన ఫ్రెంచి దేశపు రాజుకు ఏ గతి పట్టింది. కోటలు బద్దలయ్యాయి కదా అని ఉదయగిరి జిల్లా ఉద్యమకారులు అదే నినాదంతో పిలుపునిచ్చారు.

పత్రికా రంగం - సుందరయ్య



పుచ్చలపల్లి సుందరయ్య

విజయవాడలో ప్రస్తుతమున్న విశాలాంధ్ర భవన నిర్మాణం జరిగే సందర్భంగా ఆ ప్రాంతానికి 'సుందరయ్య నగర్' అని నామకరణం చేయాలని అప్పటి పార్టీ విజయవాడ నగర కమిటీ నిర్ణయించింది. ఆ నిర్ణయాన్ననుసరించి ఆయన పేరుతో ఒక బోర్డు పెట్టి ఆ సందర్భంగా జరిగిన సభలో నాయకులు ప్రసంగించారు. ఆ వార్తను 'సుందరయ్య నగర్ ప్రారంభోత్సవం' శీర్షికతో విశాలాంధ్రలో ప్రచురించారు. ఆ వార్త పేపరులో పడిన సాయంత్రమే సుంద ˊరయ్య ఎక్కణ్ణుంచో విజయవాడ వచ్చారు. పత్రికలో ఆ వార్త చూసి ఆయనెంతో చికాకు పడ్డారు. తతిమ్మా ఎడిషన్లలో ఆ వార్త ప్రచురించవద్దని ఆయన సంపాదక వర్గాన్ని కోరారు. తర్వాత తన పేరుతో ఏర్పాటు చేసిన బోర్డును కూడా తీసివేయించారు. ఆ విధంగా ఆయన వ్యక్తి ఆరాధనాతత్వాన్ని వ్యతిరేకించి ఆనాడే తన విలక్షణమైన వ్యక్తిత్వాన్ని నిరూపించు కున్నారు. జనశక్తి దినపత్రిక ప్రారంభోత్స వం సందర్భంగా జరిగే సభ అది. హాజరైన జనం 'సుందరయ్య జిందాబాద్' అని నినాదాలు చేస్తుంటే ఆయన వారిని వారించారు. అలాంటి నినాదాలు తనకు నచ్చవనీ, తాను చనిపోయేంతవరకూ కమ్యూనిస్టుగా ఉండి విధి నిర్వహణలో మృతి చెందినప్పుడే అలాంటి పొగడ్తలు కురిపించవచ్చుగానీ.. తాను జీవించి ఉండగా జిందాబాద్ నినాదాలు ఇవ్వొద్దని ఆయన నిర్ధ్వంధంగా చెప్పారు. అలాగే తన పేరిట విగ్రహాలను వేయడాన్ని కూడా ఆయన తీవ్రంగా తప్పుపట్టేవారు. విగ్రహాలకు బదులుగా గ్రంథాలయాల వంటివాటిని స్థాపించి ప్రజల్లో చైతన్య, విజ్ఞాన కాంతులను ప్రసరింపచేయాలని కోరేవారు.

సుందరయ్యకు ఓసారి పెద్ద జబ్బు చేసింది. ఆయన మాస్కోకు చికిత్సకు వెళ్లేముందు మద్రాసు ఆసుపత్రిలో ఉంటున్న ఆయనను పరామర్శించి వీడ్కోలు చెప్పేందుకు అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి మద్రాసు వెళ్లారు. మీరు ఆరోగ్యంతో తిరిగి రావాలని తాను ఆంకాంక్షి స్తున్నాననీ, అయితే ఈ సందర్భంగా మీ కోరిక ఏమిటనీ సుందరయ్యను ప్రశ్నించారు. దీనికాయన తనకెలాంటి సదు పాయాలూ సమ కూర్చవద్దనీ, తెలంగాణా పోరాటం లో పాల్గొని ఇంకా జైళ్లలో మగ్గుతున్న కమ్యూనిస్టులను విడుదల చేస్తే సంతోషించగలననీ చెప్పారు. ఈ విషయమై ఎంతోకాలంగా విన్నపాలు పంపినా పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. సుందరయ్య కోరిక మేరకు ఆనాటికి జైళ్లలో ఉన్న తెలంగాణా పోరాట యోధులందరినీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలంగాణా వీరుడు నల్లా నరసింహులు తన ఆత్మకథలో రాసుకున్నారు. సుందరయ్య మాస్కోలో చికిత్స పొందుతున్న సందర్భంలో జనశక్తి పత్రికలో.. ఆసుపత్రిలో ఉన్న సుందరయ్యను సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సుస్లోవ్ వచ్చి పరామర్శించారనే వార్త వచ్చింది. ఈ వార్తను సుందరయ్య మాస్కోలో చూశారు. వెంటనే అప్పటి జనశక్తి సంపాదక బాధ్యతలు చూస్తున్న బొమ్మారెడ్డికి సుందరయ్య మాస్కో నుంచి ఓ ఉత్తరం రాశారు. 'నేనుగానీ, లీలగానీ ఈ వార్తను పంపలేదు. ఇక్కడ డాక్టర్లు తదితరులు నన్ను శ్రద్ధగా చూస్తున్నారనేది వాస్తవమే. కానీ సుస్లోవ్ వచ్చి నన్ను పరామర్శించారన్నది నిజంకాదు. ఆ వార్త మీకెలా వచ్చిందో. అది సున్నితమైన అంశమిది. మన పత్రికలో ఆ పొరబాటును సరిదిద్దండి' అని ఉత్తరంలో రాశారు. సుస్లోవ్ అంతటి గొప్ప నాయకుడు తనను పరామ ర్శించడానికి వచ్చినా.. ఆనాటి రాజకీయ పరిస్థితి దృష్ట్యా నిర్మొహ మాటంగా ఆ వార్తను సరిచేయమనడం సుందరయ్య సున్నిత రాజకీయ దృక్పథానికి చిహ్నం. ఆయన అనారోగ్యంతో ఉన్నా అదే ఉత్తరంలో.. ఇక్కడ కామ్రేడ్స్ పరిస్థితి గురించి సవివరంగా తెలుపాల్సిందిగా రాయడం విశేషం. సుందరయ్య క్రమశిక్షణ ను ఖచ్చితంగా పాటించే వారు. ఓసారి ప్రజాశక్తిలో పనిచేసేవారిలో అకస్మాత్తుగా నలుగురు సబెడిటర్లు జబ్బు పడ్డారు. ఆ సమయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న బొమ్మారెడ్డి వద్దకు సుందరయ్య వచ్చి.. అస్వస్థత చెందిన సబెడిటర్లు తిరిగి పనిలోకి వచ్చేంతవరకూ రచయితలుగా ఉన్న నలుగురిని నేను పంపుతాను. అందుకు నీవు అంగీకారం తెలుపుతావా? అని అనుమతి కోరారు. నిజంగా ఆయన స్థానమేమిటీ, నా స్థానమేమిటీ అన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా సంపాదక బాధ్యతలు నిర్వహిస్తున్న తన అంగీకారాన్ని కోరడం సుందరయ్య క్రమశిక్షణకూ, నమ్రతకూ ప్రబల నిదర్శనమని బొమ్మారెడ్డి తన స్వీయ గ్రంథం 'జ్ఞాపకాలు-అనుభవాలు'లో పేర్కొన్నారు.



ప్రజాశక్తి రాష్ట్ర కార్యాలయం

పత్రికను జనరంజకం చేసిన 'నార్ల'

తెలుగు దిన పత్రికారంగంలో పెను మార్పులను తెచ్చిన, పాఠకుల్లో పత్రికా పఠనం పట్ల ఆసక్తి కలిగించి పత్రికను జనరంజకం చేసిన గొప్ప జర్నలిస్టు నార్ల వెంకటేశ్వరరావు. శీర్షికలను ఆకర్షిణీయంగా తీర్చిదిద్దడంలోనూ, చూడ ముచ్చటగా ఉండేలా పేజీ మేకప్‌ను రూపొంది ంచడంలోనూ ఆవిధంగా పత్రికా పాఠకుల సంఖ్యను పెంచడంలో నిశ్చయంగా నార్ల విశిష్టమైన సంపాదకుడుగా పేరు ప్రతిష్టలను సంపాదించుకున్నారు. అనేక ప్రయోగాలకు మెరుగులు దిద్ది జనబాహుళ్యంలోకి తెలుగు పత్రిక చొచ్చుకొని పోయేలా నార్ల చేసిన ప్రయత్నాలతో తెలుగు పత్రికారంగం ప్రగతి ముడిపడి ఉందనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. నేటి మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్‌లో 1908 డిసెంబరులో జన్మించిన నార్ల వెంకటేశ్వరరావుకు ఏడేళ్ల వయస్సు వరకూ తెలుగురాదు. ఆ తరువాత ఆయన కుటుంబం 1914లో కృష్ణాజిల్లా కవుతవరం గ్రామంలో స్థిరపడింది. విద్యార్థి దశనుండే నార్ల పత్రికా రంగానికి చేరువయ్యారు. పత్రికల్లో వ్యాసాలు రాయడం ప్రారంభించారు. స్వదేశీ సంస్థానాలు అనే పుస్తకం రాశారు. దానిపై కృష్ణా పత్రికలో ముట్నూరి కృష్ణారావు సంపాదకీయం రాసి ప్రశంసించడంతో నేటి రష్యా అనే మరోపుస్తకం రాశారు. ఆ పుస్తకం కేవలం నెల రోజుల్లోనే నిషేధానికి గురైంది. అనేక చిన్న పత్రికలలో వ్యాసాలు రాసినా ఆయనకు నికరమైన ఉద్యోగం చాలాకాలం వరకూ లభించలేదు. చివరకు తాపీ ధర్మారావుగారి సంపాదకత్వంలో నిర్వహించబడిన జనవాణి దినపత్రికలో న్యూస్ ఎడిటర్‌గా పనిచేయడంతో ఆయన స్థిరమైన పాత్రికేయ జీవితం ఆరంభమైంది. ఆ తరువాత గొయెంకా యాజమాన్యంలో నిర్వహించబడిన ఆంధ్రప్రభ దినపత్రికలో నార్ల చేరి, దాని ఎడిటర్ కావడంతో పత్రిక రూపురేఖల్లో పలుమార్పులను తేగలిగారు.

ఆయన సంపాదకత్వంలోనే ఆంధ్రప్రభ సర్క్యులేషన్ బాగా పెరిగింది. ఆ విధంగా నార్ల జర్నలిస్టు జీవితం 1938లో స్థిరత్వం పొందింది. 1942 జూన్‌లో నార్ల సంపాదకత్వ బాధ్యతను స్వీకరించినప్పుడు దాని సర్కులేషన్ అయిదు వేలు మాత్రమే ఉండేది. 1959లో ఆయన ఆ పదవినుండి విరమించే నాటికి అది యేభైవేలకు పెరిగింది. ఆనాటికి అదే గొప్ప. 1959లో నార్ల ఆంధ్రప్రభ సంపాదకత్వానికి రాజీనామా చేసి వైదొలిగారు. యాజమాన్యంతో ఏర్పడిన వ్యక్తిగత విభేదాల వలన రాజీనామా చేశారని ఒక వార్త రాగా, ఆనాడు ప్రభలో సమ్మె చేస్తున్న జర్నలిస్టుల న్యాయ సమ్మతమైన డిమాండ్లకు మద్దతుగా రాజీనామా ఇచ్చినట్లు రెండు విధాలుగా వార్తలు వెలువడినాయి. నిజానికి ఏది వాస్తవమో నేటికీ రహస్యమే. ప్రభనుండి వైదొలగిన తరువాత 1960లో విజయవాడ నుండి ఆయన కోసమే కెఎల్ఎన్ ప్రసాద్ ప్రభృతులు స్థాపించిన ఆంధ్రజ్యోతి దినపత్రికకు నార్ల సంపాదకత్వాన్ని నిర్వహించారు. 1977 సంవత్సరంలో ఆంధ్రజ్యోతి దినపత్రిక సంపాదకత్వానికి ఆయన రాజీనామా యిచ్చి వైదొలిగారు. ఆ స్థానంలో అంతకుముందు నుండి సహసంపాదకుడుగా ఉన్న నండూరి రామమోహనరావు సంపాదకుడుగా వ్యవహరించారు. పాత్రికేయుడుగా నార్ల ఎంత పేరు సంపాదించుకున్నప్పటికీ ఆయన కమ్యూనిస్టు వ్యతిరేకిగా పేరు తెచ్చుకున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నతవిద్య

- జిల్లాలో మొదటి స్థానమే ధ్యేయం

- పలువురు ప్రశంసలు సన్మానాలు



ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్య అందుతుందని, అందుకు తగ్గట్లుగా నూతన ఉమ్మడి ప్రభుత్వం విద్య అందించడంలో ముందడుగులు వేస్తుందని, ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరి అత్యున్నత శిఖరాలు చేరాలన్నారు మండల విద్యాశాఖ అధికారి -2 తోట శ్రీనివాసులు.

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులను జిల్లాలోని మొదటి స్థానంలో నిలిచేలా ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు విద్యార్థులకు సులభతరహాలో గణితం బోధిస్తూ ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తూ నూతన విద్యా విధానంలో ముందుకు సాగుతున్నారు. ఆయన వృత్తి విద్యలో ఉన్నతమైన విద్యను అందిస్తూ విద్యార్థుల ఉన్నత స్థాయి చేరేందుకు అనేక రకాలుగా సులభతరంగా విద్యను బోధిస్తూ విద్యార్థులకు ఆకర్షితులైతున్నారు.



ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు సన్మానం

ఆత్మకూరు నియోజకవర్గంలోని కరటంపాడు ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు 2023 విద్యార్థులకు విద్యను అందిస్తూ నియోజకవర్గంలోని మొదటిస్థానం మునగచర్ల స్నేహలతకు 586 మార్కుల ఆరు మండలాల్లో కర్తంపాడు మొదటి విజేత కృషికి ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి చేతుల మీదుగా ఘన సన్మానం సొంతం చేసుకొన్నారు. అదే తరహాలో ఉదయగిరి మెట్ట ప్రాంతంలో 10వ తరగతి విద్యార్థులకు ఉత్తమ ఫలితాలను అందిస్తూ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులకే ప్రశంసాలు సన్మానాలు ఆయన సొంతం చేసుకున్నారు. గత ఏడాది ప్రభుత్వ ఎఆర్ఆర్



హైస్కూల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులను జిల్లాలో మొదటి స్థానమే ధ్యేయంగా పదవ తరగతి విద్యార్థులకు మ్యాథమెటిక్స్ బోధిస్తూ సులభతర విద్య అందిస్తూ ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు మన్నులను ఉపాధ్యాయ సిబ్బంది ప్రశంసాలు పొందుతున్నారు. ఈ ఏడాది అంతకుమించి ఫలితాలను ప్రతి పదవ తరగతి విద్యార్థి విద్యార్థిని సాధించే దిశగా ఉపాధ్యాయుల బోధన తీరుపై అనునిత్యం పర్యవేక్షిస్తూ ఉపాధ్యాయులలో పోటీ తత్వాన్ని పెంచుతూ ఉత్తమ ఫలితాలను సొంతం చేసుకునేందుకు అడుగులు వేస్తున్నారు.

ఆదర్శ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని తూర్పు చెన్నంపల్లి గ్రామంలో ఆదర్శ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మెన్ ఆదయ్య ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికన్ లేజర్ ఐ ఆస్పత్రి తిరుపతి వారిచే డాక్టర్ కేశవ్, కృష్ణవేణి, స్వర్ణకుమార్ బృందం తో 120మందికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు చేశారన్నారు. వారిలో 60మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ప్రజలకు మా సంస్థ ద్వారా ఇలాంటి



మంచి కార్యక్రమా లు చేయడం చాలా ఆనందం గా ఉందన్నారు. కార్యక్రమంలో లార్డ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ నూనె ప్రసాద్, మాజీ బిపిఎం గడుపుటి కొండయ్య, గొల్లపల్లి నాగేశ్వరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

దేశభక్తి నినాదాలతో ర్యాలీ



ప్రజాశక్తి-వరికుంటపాడు

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగాతో ఏకం కండి ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేసి దేశభక్తి రంగులు అద్దుకోండి కార్యక్రమంలో భాగంగా వరికుంటపాడు మండలం విరువూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థిని విద్యార్థులు భారీ ర్యాలీగా బయల్దేరి గ్రామంలో దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమాదేవి, స్కూల్ చైర్మన్ గడ్డం వెంగల్ రెడ్డి, మాలెం వంశీధర్ రెడ్డి, మారంరెడ్డి హరీష్ రెడ్డి, గుడిమెట్ల రసూల్, గ్రామ పెద్దలు డేగ తిరుపాల్, షేక్.నజీర్, వంగపాటి వెంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకడ్డంగా ఉన్న కంప చెట్లను తొలగించండి ..



ప్రజాశక్తి-వరికుంటపాడు

రోడ్డుకు ఎపుగా పెరిగిన కంపెచెట్లను తొలగించాలని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రధానంగా మండలంలోని విరువూరు నుంచి మహ్మదాపురం, గొల్లపల్లి, మీదుగా గండిపాలెం గ్రామాలకు పోవు మార్గం లో విరువూరు నుంచి పెద్దిరెడ్డి పల్లి కి పోవు మార్గంలో రోడ్డు కు కంపచెట్లు పెరగడంతో ఎదురుగా వస్తున్నా వాహనాలు కనపడకపో వడంతో ప్రమాదలకు గురవుతున్నారని వాహన చోదకులు తెలిపారు. లక్షలాది రూపాయలు ఖరీదైన కార్లకు వాహనాలు దెబ్బతింటున్నాయన్నారు. కంప చెట్లు తొలగించాల్సిన ఆర్అండ్ బి అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే హడావుడి చేసే అధికారులు ప్రమాదం జరగక ముందే ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు అడ్డంగా ఉన్న కంపచెట్లు తొలగించాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

రాత్రి పూట ప్రయాణం చేయాలంటే భయమేస్తుంది...
కోనేటి ప్రసాద్
గొల్లపల్లి సంగం గ్రామం

రాత్రి సమయం ఈ రోడ్ పై ద్విచక్ర వాహనం పై ప్రయాణం చేయాలంటే భయమేస్తుంది. రోడ్డు కు ఇరువైపులా కర్ర తుమ్మ చెట్లు పెరగడంతో ఎదురుగా వచ్చిన వాహనానికి సైడ్ ఇవ్వడానికి అవకాశం లేదు. దీంతో రెండు వాహనాలు ఎదురెదురుగా వచ్చి ఢీకొని చాలా మంది ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలి.



కోనేటి ప్రసాద్

అధికారులు స్పందించాలి...
గంగవరపు శివరామయ్య
గొల్లపల్లి గ్రామం
తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు

ప్రధానంగా విరువూరు నుంచి మహ్మదాపురం



గంగవరపు శివరామయ్య

గొల్లపల్లి వెళ్లే రోడ్డు కు ఇరువైపులా కంప చెట్ల పెరగడం వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అసలే రోడ్డు చిన్నది ఇరువైలా కంపచెట్లు ఎక్కువగా ఉండంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆర్ అండ్ బి అధికారులు చూసీచూడనట్టు వ్యవహారిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అడ్డంగా ఉన్నా కంప చెట్లు తొలగించాలి.

మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్‌సి వర్గీకరణ

ప్రజాశక్తి-వరికుంటపాడు

ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా దళితుల హక్కుల కోసం దాదాపు 30సంవత్సరాల నుంచి సుదీర్ఘపోరాటం చేసి ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం సహాకారంతో సుప్రీంకోర్టు ఎస్‌సి వర్గీకరణ బిల్లు ఆమోదం తేలపడంతో మందకృష్ణ మాదిగ పోరాటమే వర్గీకరణకు నాంది పలికిందని వరికుంటపాడు టిడిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు తాతపూడి లాభాన్ తెలిపారు. సమాజంలో బడుగు బలహీన వర్గాలైన మాదిగల హక్కుకోసం సుదీర్ఘంగా పోరాటాలు నిర్వహించి ఎందరో మాదిగలు ధనం, మాన ప్రాణాలు కూడా పోగొట్టుకున్నారని మంద కృష్ణ మాదిగ కు ఇచ్చిన హామీని కేంద్రం, బిజెపి పెద్దలు నరేంద్ర మోడీ సహకారం తో సుప్రీంకోర్టు ఎస్‌సి వర్గీకరణ బిల్లును ఆమోదించడం హర్షనీయమ న్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రస్తుత ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్‌సి వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టినప్పటికీ అప్పటి ప్రభుత్వం ఆమోదించకపోవడంతో ఆలస్యమైందని సూచించారు. ప్రస్తుత 2024 కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 40 రోజుల్లోనే సుప్రీంకోర్టు న్యాయ న్యాయాలను పరిశీలించి ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించాలని సూచించడం యావత్ ప్రపంచంలోనే మాదిగలకు సమ న్యాయం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు.



తాతపూడి లాభాన్

నియోజకవర్గ అభివృద్ధే ఎంఎల్ఎ కాకర్ల ధ్యేయం

జలాశయం టూరిజం అభివృద్ధే ప్రధాన లక్ష్యం...



జలాశయాన్ని పరిశీలిస్తున్న ఎంఎల్ఎ 'కాకార్ల'



మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాకర్ల

.ప్రజాశక్తి-ఉదయగిరి

వెనుకబడిన మెట్ట ప్రాంతమైన ఉదయగిరి అన్ని విధాల అభివృద్ధి వలసలు నిరుద్యోగ నిర్మూలన చేసేందుకు శాసనసభ్యులు కాకర్ల సురేష్ అనునిత్యం కృషి చేస్తున్నారని అభివృద్ధి ఆయనతోనే సాధ్యమవుతుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచల బాబు యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఇంతవరకు మొట్టమొదటిగా ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన సమస్యలపై గళమిప్పిన ఏకైక శాసనసభ్యులు కాకర్ల సురేష్ అని అన్నారు. ఇటీవల శాసనసభ్యులు పర్యటనలో భాగంగా చెంచురామయ్య గండిపాలెం జలాశయాన్ని టూరిజం గా అభివృద్ధి చేయాలని శాసనసభ్యులు కాకర్ల సురేష్ ను కోరినట్లు తెలిపారు. పొన్నెబోయిన చెంచురామయ్య గండిపాలెం ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు చెంచల బాబు యాదవ్ ప్రాజెక్టు భౌగోళిక పరిస్థితులను ఆయకట్టును వివరించి మెట్ట ప్రాంతంలో రెండవ పర్యాటక కేంద్రంగా ఈ జలాశయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని కోరారు. ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధిలో ప్రధానమైన దుర్గం పర్యటన కేంద్రం అందులో భాగంగా ఈ జలాశయం రెండో పర్యాటక కేంద్రంగా అభివృద్ధితో ఈ ప్రాంత నిరుద్యోగం వలసలు రైతులు ఆత్మహత్యలు అరికట్టవచ్చని వివరించారు. అందించిన శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా అన్ని విధాల ముందుకు సాగుతున్నామని ఈ ప్రాంత అభివృద్ధికి తమ వంతు సహాయక సహకారాలు ఉంటా యన్నారు.ఇప్పటికే ఈ ప్రాంతం నుండి అనేక విషయాలు తమ దృష్టికి వచ్చాయని త్వరలోనే పంచాయతీ స్థాయి నుంచి సమస్యలు పరిష్కరించుకుంటూ గ్రామాల,నియోజకవర్గ అభివృద్ధి అందరి సహకారాలతో తీర్చిదిద్దుకుం టామన్నారు. అందుకు అన్ని విధాలుగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని త్వరలోనే ప్రతి పంచాయతీలో సమస్యలు వినేందుకు ప్రజల వద్దకే వస్తున్నామన్నారు.



చెంచల్ బాబు యాదవ్

90 శాతం రాయితీతో గోకులం షెడ్లు మంజూరు

పశుసంవర్ధక శాఖ ఎడిఎ శశిధర్



ప్రజాశక్తి-ఉదయగిరి

రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం రాయితీతో పాడి పశువుల గోకులం షెడ్లు మంజూరు చేసిందని ప్రాంతీయ పశుసంవర్ధక శాఖ ఎడిఎ శశిధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాంపురం, ఉదయగిరి మండలాలకు రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం రాయితీతో పాడి పశువుల గోకులం షెడ్లు మంజూరు చేసిందన్నారు. ఈ అవకాశాన్ని రెండు మండలాల రైతులు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా సొంత ప్రాంతాల్లో అభిచెందేందుకు పాడి రైతులకు 90శాతం రాయితీతో మినీ గోకులం షెడ్లు మంజూరు చేయబడ్డాయని పశువులు షెడ్లు నిర్మించుకునే రైతులకు రెండు పశువులకు రూ.1,15,000 రైతు వాటా రూ.11,500 అని, నాలుగు పశు వులకు రూ.1,85,000 రైతు వాటా రూ.18,500 అని, ఆరు పశువులకు రూ.2,30,000 రైతు వాటా రూ.23,000/- అని వివరించారు. 90 శాతం సబ్సిడీ ఉపాధి హామీ నిధుల నుండి మంజూరు చేస్తారని తెలిపారు.గోకులం షెడ్లు కావలసిన రైతులు ఆధార్ కార్డు, జాబ్ కార్డు, ఉపాధి హామీ కార్డు, స్థలం డాక్యుమెంటు, బ్యాంకు పాస్ బుక్ ఇవన్నీ తీసుకుని స్థానిక రైతు సేవా కేంద్రాలు గానీ, పశు వైద్యశాలను గానీ సంప్రదిస్తే వాళ్ల దరఖాస్తు పూర్తి చేసి మండల కేంద్రానికి పంపుతారు. రైతులు ఎస్సీ, ఎస్టీ ఇతర బిపిఎల్ ఫ్యామిలీస్ చిన్న సన్నకారు రైతులు అందరూ అర్హులు అవుతారు. గొర్రెల షెడ్లు, కోళ్ల షెడ్లు నిర్మించుకునే రైతులకు 70 శాతం సబ్సిడీతో షెడ్లు మంజూరు చేస్తారు. 20 గొర్రెలకు రూ.1,30,000 రైతు వాటా రూ.39,000 అని, 50 గొర్రెలకు రూ.2,30,000 రైతు వాటా రూ.69,000 అని, రూ.87,000 రైతు వాటా రూ.26,100 అని, రూ.1,32,000 రైతు వాటా రూ.39,600 అని వివరించారు. ఆసక్తి ఉన్న రైతులకు అన్ని అర్హతలు ఉంటే షెడ్లు మంజూరు చేస్తారు. అందరికీ ఉపాధి హామీ జాబ్ కార్డు ఉండాలి. ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు.



ఎడిఎ శశిధర్


ప్రజాశక్తికి శుభాకాంక్షలు
44
శ్రీమతి డి.ఈశ్వరమ్మ ఎంపిడిఓ, ఉదయగిరి
శ్రీ ఎన్. మల్లికార్జున రావు ఐఓపిఆర్ & ఆర్డి, ఉదయగిరి
శ్రీ కె.వెంకటేశ్వర రెడ్డి సర్పంచ్, శకునాలపల్లి
శ్రీమతి కె.శ్యామలదేవి కృష్ణారెడ్డి సర్పంచ్, పుల్లాయిపల్లి
ఎస్.కె. కరిముల్లా, డి.డి.ఓ., పంచాయతి కార్యదర్శి శకునాలపల్లి
అక్షర సత్యాలతో.. అభ్యుదయ భావాలతో.. ఉన్నత విలువలతో.. అంకితభావంతో.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజాశక్తి దినపత్రికకు 44వ వార్షికోత్సవ మరియు ప్రజలందరికీ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
Happy INDEPENDENCE DAY
గ్రామ సచివాలయ సిబ్బంది
శకునాలపల్లి గ్రామ సచివాలయం - ఉదయగిరి మండలం


ప్రజాశక్తి కి శుభాకాంక్షలు
44th ప్రజాశక్తి ANNIVERSARY
శ్రీమతి టి.వెంకట కృష్ణ కుమారి ఎంపిడిఓ, వరికుంటపాడు
సమాజ శ్రేయస్సు కోసం నిరంతరంగా అక్షర సమరం సాగిస్తున్న "ప్రజాశక్తి" దినపత్రికకు 44వ వార్షికోత్సవ మరియు ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
శ్రీమతి కాలే రమణమ్మ సర్పంచ్, నార్త్ కొండాయిపాలెం
వి.శివకుమార్ పంచాయితి కార్యదర్శి
నార్త్‌కొండాయిపాలెం గ్రామ పంచాయితి
వరికుంటపాడు మండలం


ప్రజాశక్తికి శుభాకాంక్షలు
శ్రీ కాకర్ల సురేష్ గారు శాసనసభ్యులు, ఉదయగిరి
44
15 AUGUST
ప్రతి అక్షరం ప్రజల పక్షంగా నిలిచి.. ప్రజాభిమానాన్ని సంపాదించుకున్న.. ప్రజాశక్తి దినపత్రికకు 44వ వార్షికోత్సవ మరియు ప్రజలందరికీ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
తోట శ్రీనివాసులు
మండల విద్యాశాఖాధికారి-2 ఉదయగిరి


ప్రజాశక్తి కి శుభాకాంక్షలు
44 వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీమతి డి.ఈశ్వరమ్మ ఎంపిడిఓ, ఉదయగిరి
శ్రీ ఎన్. మల్లికార్జున రావు ఐఓపిఆర్ & ఆర్డి, ఉదయగిరి
ప్రజల కోసం.. ప్రజాసంక్షేమం కోసం.. ప్రజల పక్షం వహిస్తున్న "ప్రజాశక్తి" దినపత్రికకు 44వ వార్షికోత్సవ మరియు ప్రజలందరికీ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
15 August
శ్రీమతి అక్కి ప్రమీల సర్పంచ్, కృష్ణంపల్లి
శ్రీమతి ఎం.లక్ష్మీ నారాయణమ్మ సర్పంచ్, అర్లపడియ
గ్రామ సచివాలయ సిబ్బంది
క్రిష్ణంపల్లి గ్రామ సచివాలయం
ఉదయగిరి మండలం


ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
44 వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీమతి డి.ఈశ్వరమ్మ ఎంపిడిఓ, ఉదయగిరి
శ్రీ ఎన్. మల్లికార్జున రావు ఐఓపిఆర్ & ఆర్డి, ఉదయగిరి
Happy INDEPENDENCE DAY
ప్రజాశక్తి తెలుగు దినపత్రిక ప్రగతిబాటన సాగాలని కోరుకుంటూ ప్రజాశక్తి దినపత్రికకు 44వ వార్షికోత్సవ మరియు ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
శ్రీమతి సత్తెనపల్లి వరలక్ష్మి సర్పంచ్, కొండాయపాలెం
గ్రామ సచివాలయ సిబ్బంది
కొండాయపాలెం గ్రామ సచివాలయం
ఉదయగిరి మండలం


శుభాకాంక్షలు
44
శ్రీమతి డి.ఈశ్వరమ్మ ఎంపిడిఓ, ఉదయగిరి
శ్రీ ఎన్. మల్లికార్జున రావు ఐఓపిఆర్ & ఆర్డి, ఉదయగిరి
శ్రీమతి పి. గీత సర్పంచ్, జి. చెరువుపల్లి
శ్రీమతి ఎం.తిరుపతమ్మ సర్పంచ్, జి. చెర్లోపల్లి
శ్రీ జి.వెంకట రామయ్య సర్పంచ్, జి. అయ్యవారిపల్లి
శ్రామిక ప్రజల నేస్తం ..కష్టజీవుల కరదీపిక.. ఉద్యోగులకు బాసటగా నిలుస్తున్న ప్రజాశక్తి దినపత్రికకు 44వ వార్షికోత్సవ మరియు ప్రజలందరికీ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
Happy Independence Day
గ్రామ సచివాలయ సిబ్బంది
గంగులవారి చెరువుపల్లి గ్రామ సచివాలయం - ఉదయగిరి మండలం


ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ విద్య హాస్పిటల్
బాలాజీనగర్, ఉదయగిరి సెల్: 94939 49300
అక్షరసత్యాలతో.. అభ్యుదయ భావాలతో ప్రతినిత్యం అక్షర సమరం సాగిస్తున్న ప్రజాశక్తి దినపత్రికకు 44వ వార్షికోత్సవ మరియు ప్రజలందరికీ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
24/7 SERVICE
మా ప్రత్యేకతలు
కంప్యూటరైజ్డ్ ఇ.సి.జి
కంప్యూటరైజ్డ్ ల్యాబ్ సౌకర్యం
అల్ట్రాసౌండ్ స్కానింగ్ సౌకర్యం
నార్మల్ డెలివరీస్ ప్రత్యేకత
పిల్లలులేని వారికి ప్రత్యేక చికిత్స
అన్ని జనరల్ వ్యాధులకు చికిత్స అందించబడును
24 గంటలు వైద్య సేవలు అందించబడును అత్యవసర కేసులు అన్ని వేళల చూడబడును
డా॥ సిహెచ్. శివకుమార్ B.A.M.S., M.D., (SVIMS, TIRUPATI)
డా॥ కె.విద్య M.B.B.S., M.D.,
అపాయింట్‌మెంట్ కొరకు సెల్: 73372 72430


శుభాకాంక్షలు
15 August
అక్షర సత్యాలతో.. అభ్యుదయ భావాలతో.. ఉన్నత విలువలతో.. అంకిత భావంతో.. ప్రజా సమస్యలపరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజాశక్తి దినపత్రికకు 44వ వార్షికోత్సవ మరియు ప్రజలందరికీ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
42 వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎ.కృష్ణ కిషోర్, A.E.E.,
APSPDCL మండల సిబ్బంది
జలదంకి


ప్రజాశక్తి కి శుభాకాంక్షలు..
44
Happy Independence Day
ప్రజాశక్తి తెలుగు దినపత్రిక ప్రగతి బాటన సాగాలని కోరుకుంటూ.. ప్రజాశక్తి దినపత్రికకు విలేకర్లకు మరియు సిబ్బందికి 44వ వార్షికోత్సవ మరియు ప్రజలందరికీ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
తోట వెంకట కృష్ణ కుమారి
MPDO, వరికుంటపాడు